ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -13 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం 21 డిసెంబర్ 2025

# 2029 నాటికి ప్లాస్టిక్ రహిత ఏపి

## స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

### ప్రతీ ఇంటి నుంచి చెత్త కలెక్ట్ చేసే పక్రియ

### ప్రజల భాగస్వామ్యంతోనే ఇది సాధ్యం



**అనకాపల్లి,డిసెంబర్ 20,ఆంధ్ర ప్రగతి** 2029 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా పనిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 86 మెట్రిక్ టన్నుల చెత్త ఉంచి పోయిందని.. అక్టోబర్ 2 నాటికి ఆ చెత్త తొలగించామని తెలిపారు. ఫిబ్రవరి 15 నాటికి ప్రతీ ఇంటి నుంచి చెత్త కలెక్ట్ చేసే పక్రియ 100 శాతం పూర్తి చేస్తామని చెప్పారు. అనకాపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించారు. ఇందులో భాగంగా తాళ్ళపాలెంలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం సమయంలో ప్రధాని తనకో బాధ్యతను అప్పగించినట్లు చెప్పారు. అన్ని రాష్ట్రాల సీఎంలతో సమగ్ర చర్చ జరిపి నిర్వహణ అప్పగించారన్నారు. ఏ కార్యక్రమం అయినా ప్రజల భాగస్వామ్యంతోనే విజయాలు సాధించగలమని చెప్పుకొచ్చారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ముందుండి నడిపించేది గ్రీన్ సోల్జర్లని.. వారికి అభివాదాలు తెలియజేశారు. రీసైకిల్ ఏకానమి సృష్టించామని.. అందరి ఆరోగ్యం కోసం ఈ పని చేస్తున్నట్లు తెలిపారు. సాలిడ్ వేస్ట్ ను కంపోస్ట్ యూరియాగా మారుస్తున్నారని దీని వల్ల రైతులకు దిగుబడి పెరుగుతోందన్నారు. మిగతా 2లో...

# మీకు యోగి ట్రీట్‌మెంటే కరెక్ట్

## జగన్ అండ్ కోకు డిప్యూటీ సీఎం పవన్ వార్నింగ్

రౌడీల విషయంలో రాజకీయ నిర్ణయం తీసుకుంటే మీ పరిస్థితి ఏంటి?

మళ్లీ మేమొస్తాం.. జైలుకు పంపుతాం వంటి బెదిరింపులకు మేం భయపడం

బలమైన నక్సలిజమే కకావికలమైంది.. మీరెంత?

గీత దాటి మాట్లాడితే మీ చేతుల్లో గీతలు తీసేస్తాం

అంబేడ్కర్, గాంధీ, పొట్టిశ్రీరాములుకు కులం అంటగడితే భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్య

అమరజీవి జలధార పథకానికి శంకుస్థాపన


2లో.




# సమస్యల పరిష్కారానికి మంత్రి లోకేశ్ హామీ

## 79వ రోజు ప్రజా దర్బార్‌లో వినతుల స్వీకరణ



**మంగళగిరి డిసెంబర్ 20,ఆంధ్ర ప్రగతి**

గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం 79వ రోజు ప్రజా దర్బార్ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఆయనకు విన్నవించుకున్నారు. వారి సమస్యలను సావధానంగా విన్న లోకేశ్ పలు సమస్యల పరిష్కారం కోసం సిబ్బందికి అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీలో మెడికల్ అన్‌ఫిట్ అయిన 170 మంది ఉద్యోగుల పిల్లలకు తగిన ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేశారు. మిగతా 2లో...

# ఇతర మతాలను కించపరిస్తే శిక్షిస్తాం

అసెంబ్లీలో చట్టాన్ని తెస్తాం

అన్ని మతాలను సమానంగా గౌరవించాలి

మైనారిటీల సంక్షేమ పథకాలు ఎవరి భిక్షకాదు..వారి హక్కు

క్రిస్టియన్, ముస్లిం శ్మశానవాటికల సమస్యలు పరిష్కరిస్తాం

క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి

పాల్గొన్న మంత్రులు, ఉన్నతాధికారులు, క్రిస్టియన్ పెద్దలు



**హైదరాబాద్డిసెంబర్ 20,ఆంధ్ర ప్రగతి** రాష్ట్రంలో అన్ని మతాలను గౌరవిస్తూ, అందరికీ సమాన అవకాశాలు కల్పించటమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎవరి మతాన్ని వారు ఆచరిస్తూనే ఇతర మతాలను గౌరవించా లని సూచించారు. ఎవరైనా ఇతర మతాలను కించపరు స్తూ మాట్లాడితే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు అసెంబ్లీలో చట్టాన్ని తెస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించా రు. సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో మంత్రులు అజహరుద్దీన్, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగిస్తూ%% రాష్ట్రంలో మత ప్రాతిపదికన దాడులు చేసేందుకు ప్రయత్నించిన వారిని తమ ప్రభుత్వం అణచివేసిందని గుర్తు చేశారు. మైనారిటీలకు అందించే సంక్షేమ కార్యక్రమాలు ఎవరి దయాదాక్షిణ్యాలు కాదనీ, అది వారి హక్కు అని స్పష్టం చేశారు. క్రిస్టియన్, ముస్లిం స్మశాన వాటికల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీనిచ్చారుమిగతా 2లో...

# విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతే లక్ష్యం

## తాళ్లపాలెంలో ముస్తాబుకు చంద్రబాబు శ్రీకారం



**అనకాపల్లిడిసెంబర్ 20,ఆంధ్ర ప్రగతి** పిల్లల బంగారు భవిష్యత్తుకు తనది బాధ్యత అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా తాళ్లపాలెంలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటించారు. అక్కడి గురుకుల పాఠశాలలో 'ముస్తాబు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులతో మాట్లాడి వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో శనివారం ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన పెంచేలా దీన్ని చేపట్టారు. మిగతా 2లో...

# జగన్ అక్రమాస్తుల కేసు విచారణ జడ్జి బదిలీ

జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం.. మరింత జాప్యం!

నాంపల్లి సీబీఐ కోర్టుకు కొత్త న్యాయమూర్తి నియామకం

విచారణ మరోసారి మొదటి నుంచి మొదలయ్యే అవకాశం

డిశ్చార్జ్ పిటిషన్లతోనే ఏళ్లుగా కొనసాగుతున్న జాప్యం


2లో.

# మళ్లీ అధికారంలోకి వస్తే ఏం చేయాలో జగన్‌కు పక్కా ప్లాన్ ఉంది

అధికారంలో ఉన్నా లేకపోయినా జనం జగన్ వెంటే ఉన్నారన్న సజ్జల

ఐదేళ్ల పాలనలో ప్రజలకు చేయాల్సినంత చేశారని ప్రశంస

ప్రచారం ఆశించకుండా ఎన్నో అభివృద్ధి పనులు చేశారని కితాబు

**అమరావతి డిసెంబర్ 20,ఆంధ్ర ప్రగతి**



వైసీపీ అధినేత జగన్ తన ఐదేళ్ల పాలనలో ప్రజలకు ఎంత మేలు చేయాలో అంతా చేశారని, మళ్లీ అధికారంలోకి రాగానే చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా ఆయనకు స్పష్టమైన ప్రణాళిక ఉందని ఆ పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాడేపల్లి సమీపంలోని కుంచనపల్లిలో జరిగిన జగన్ పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. మిగతా 2లో...

# సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

## ఇప్పటికే 28లక్షల34 వేల మెట్రిక్ టన్నులు పూర్తి

## మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



**విజయవాడ,డిసెంబర్ 20,ఆంధ్ర ప్రగతి** :రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 28లక్షల34 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. మిగతా 2లో...

# 2029 నాటికి ప్లాస్టిక్ రహిత ఏపి

(మొదటి పేజీ తరువాయి)






పారిశుద్ధ్య కార్మికులే నిజమైన సైనికులని చెప్పుకొచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో కిచెన్ గా÷-డ్గ÷న్స్‌కు రూ.5లక్షలు సాయం అందిస్తామన్నారు చంద్రబాబు. వేస్ట్ ఎనర్జీ ఎ÷-లాంట్‌తో రోజు వెయ్యి టన్నుల చెత్త సేకరించి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారని చెప్పారు. అక్టోబర్ 2 తర్వాత రాష్ట్రంలో సింగల్ యూస్ ఎ÷-లాస్టిక్ ఉండకూడదన్నారు. ఏ ఆఫీస్‌కు వెళ్లకుండా మొబైల్ ద్వారానే సేవలు పొందే అవకాశం తెస్తున్నామని చెప్పారు. 'నాది ఉడుంపట్టు.. వదిలి పెట్టేది లేదు' అని తేల్చి చెప్పారు. స్వచ్ఛాంధ్రలో అనకాపల్లి 13వ స్థానంలో ఉందన్న సీఎం.. ఇంకా మెరుగుపడాలని సూచించారు. అనకాపల్లి పరిశ్రమల హబ్‌గా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. జిల్లాలో మొదటి ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ ను 90 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అరకు కాఫీ కోసం ఆనంద్ మహేంద్ర ట్వీట్ చేశారని పేర్కొన్నారు. అనకాపల్లిలో ఆర్గానిక్ బెల్లం చేసి ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేలా ముందుకెళ్లాలని సూచించారు. రెండు నెలల్లో పోలవరం నీళ్లు అనకాపల్లికి వస్తాయన్నారు. గోదావరి నీళ్లు వంశధారకు అనుసంధానం చేస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి పూర్వోదయ కింద కేంద్రాన్ని సహాయం కోరినట్లు చెప్పారు. ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తోందన్నారు సీఎం. త్వరలో అనకాపల్లి జిల్లాలో ఆర్సీలార్ మిట్టల్‌తో స్టీల్ సిటీ ఏర్పడుతుందని వెల్లడించారు. అల్యూమినియం సిటీ కూడా సిద్ధం చేస్తున్నామన్నారు. మెడికల్ కాలేజ్‌లకు పీపీపీ కింద ఇచ్చామన్న సీఎం.. గతంలోనూ 104, 108లు ప్రైవేట్‌కే ఇచ్చారు కదా? ప్రశ్నించారు. రుషికొండను గుండు కొట్టారని విమర్శించారు. రుషికొండకు రూ.500 కోట్లు ఖర్చు చేశారని.. ఆ సొమ్ములతో మెడికల్ కాలేజ్ కట్టొచ్చన్నారు. వైసీపీ హయాంలో ఏజెన్సీని గంజాయి వనంగా మారిస్తే.. కూటమి ప్రభుత్వం వచ్చి కాఫీవనంగా మార్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# మీకు యోగి ట్రీట్‌మెంటే కరెక్ట్

**రాజమహేంద్రవరం,డిసెంబర్ 20,ఆంధ్ర ప్రగతి**

'ప్రభుత్వం తలచుకుంటే 48 గంటల్లో.. కిరాయి గ్యాంగ్‌లను మెయింటెన్ చేసే వ్యక్తుల చుట్టుపక్కల ఎవరెవరు ఉన్నారు.. వాళ్ల పేరేంటో కనుక్కొని ఒక పొలిటికల్ నిర్ణయం తీసుకుంటే ఏమవుతారో ఆలోచించండి. అక్కడి వరకు తీసుకెళ్లకండి. మళ్లీ మేమొస్తాం. అందరినీ జైలుకు పంపిస్తాం అనే బెదిరింపులకు మేం భయపడం. కానీ అధికారులు భయపడుతున్నారు. ఎందుకంటే వాళ్ల వెనుక చాలామంది రౌడీలు ఉంటారని చెవిలో చెబుతున్నారు. ఇంత కిరాయి హంతకులు ఉన్నారంటే మీకు యోగి ఆదిత్యనాథ్ ట్రీట్‌మెంటే కరె క్ట్. రౌడీయిజం అన్నవాడి కాలుకు కాలు, కీలుకు కీలు మడతపెట్టి మూలన కూర్చోపెడితేనే తెలిసొస్తుంది. కరడుగట్టిన వామపక్ష తీవ్రవాదులతో మనం ఏకీభవించవచ్చు.. ఏకీభవించకపోవచ్చు. అలాంటి బలమైన నక్సలైట్ల ఆర్గనైజేషనే కకావికలం అయిపోయింది. మీ రెంత' అని వైసీపీ అధినేత జగన్ అండ్ కోకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గంలో ని పెరవలిలో అమరజీవి జలధార పథకానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి కందుల దుర్గేశ్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడా రు. 'ప్రతిపక్ష హోదా కూడా లేని గత సీఎం పార్టీ వాళ్లు చాలా మాట్లాడుతూ ఉంటారు.

వాళ్లకు ఒకటే చెబుతున్నా.. మీరు అధికారంలో ఉన్నప్పుడు మీ బెదిరింపులకు, దౌర్జన్యాలకు మేం భయపడలేదు. మీరు బాధ్యతగా మెలగకుండా ఒక్కొక్కరినీ చంపేస్తాం.. మ ళ్లీ మేం వస్తాం అని అంటున్నారు. పిఠాపురం వంటి చోట చిన్నపిల్లల మధ్య క్యాస్ట్ ఫీలింగ్ తెచ్చారు. మీ రాజకీయాల కోసం మాట్లాడడానికి వేరే దారులులే వా? సిగ్గుందా? కాంట్రాక్టులు చేస్తే జైలులో పెడతామని బెదిరిస్తున్నారు. మేమేం మారలేదు గుర్తుపెట్టుకోండి. అలా బెదిరించే సమూహం ఎవరైనా సరే.. నాకు అధికారం ఉన్నా, లేకున్నా ఎప్పుడూ పవన్‌లాగే ఉంటాను. భయపడను. ఇంట్లో నుంచి బయటకు వచ్చేటప్పుడు తిరిగి వెళ్తామో లేదో అని డిసైడ్ అయ్యే వెళతాం' అని అన్నారు.

**2027కు అమరజీవి జలధార పూర్తి**

'అమరజీవి జలధార ప్రాజెక్టు ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఐదు జిల్లాల్లో రూ.7,910 కోట్లు ఖర్చుపెడుతున్నాం. ఈ ప్రాజెక్టు ద్వారా 30 ఏళ్లలో 1.2 కోట్లమందికి దాహం తీర్చాలని సంకల్పించాం. ముఖ్యంగా ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల తీర ప్రాంతాల్లో నివసించే మత్స్యకార సోదరులకు మేలు చేయాలనే ఉద్దేశంతో ఎక్కువ తీర ప్రాంతాలతో కలిపి ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశాం. ప్రజలందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందివ్వడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉం ది. 2027 నాటికి పనులు చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నాం. గతంలో పాలకులు జలజీవన్ మిషన్‌లో ఇంటింటికీ ట్యాప్‌లు వేశారు. కానీ నీళ్లు ఇవ్వలేదు. రోడ్లు, జలజీవన్ మిషన్‌లో నాణ్యత లోపిస్తే కఠిన పనిష్మెంట్ ఉం టుంది. నాడు బూర్గుల రామకృష్ణారావు తెలుగు వారందరూ ఏకంగా కావాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడడానికి సీఎం పదవి త్యాగం చేశారు. తెలుగుజాతి, తెలుగు ఆత్మగౌరవం అని మాట్లాడడానికి మూలకారకుడు అమరజీవి పొట్టి శ్రీరాములు. వాటర్ గ్రిడ్‌కు ఏ పేరు పెట్టాలని ఆలోచిస్తే అమరజీవి పేరు తప్ప ఇంకేమీ రాలేదు. హక్కుల కోసం పోరాడేవారిని ఆరాధించాను. అందువల్లే.. పార్టీ పెట్టి పదేళ్లు అయినా సీట్ల విషయంలో తగ్గాను. అమ్మేశానని ఒకడు, దిగజారిపోయానని ఇంకొకడు అన్నాడు. అమరజీవి జలధార సాక్షిగా చెబుతున్నా.. రాష్ట్రానికి మంచి జరగాలని, ప్రజలకు మంచి జరగాలని మాత్రం ముందుకు వస్తున్నాను. నాకు స్వార్థం లేదు. ప్రధానమంత్రి కూడా నేనున్న సభలకు రావడానికి ఆలోచించాల్సి వస్తోంది. ప్రధాని భద్రత చూసే స్పెషల్ ప్రొటక్షన్ ఫోర్సు... తమకు ఇబ్బంది అవుతుందని, తోసుకుని ముందుకు వచ్చేస్తున్నారని, మీ వాళ్లకు బాధ్యత చెప్పండి అని అంటుంటారు.' అని అభిమానులకు పవన్ చెప్పారు.

**35 కోట్లతో కొండగట్టులో మండపం**

'తెలంగాణలోని కొండగట్టు అంజన్న అంటే నాకు ఇష్టం. దర్శనానికి వెళ్తే భక్తులు 2 వేలమందికి దీక్షా విరమణ మండపం కావాలని చెప్పారు. 96 గదుల ఈ మండపం కోసం రూ.35.19 కోట్లతో టీటీడీ బోర్డు ఆమోదం తెలిపింది. సీఎం చంద్రబాబు, పాలకమండలికి కృతజ్ఞతలు.' అని పవన్‌కల్యాణ్ అన్నారు.

**పద్ధతులు మార్చుకోండి**

'మీ ఆకు రౌడీలు అంటే అధికారులు కూడా భయపడుతున్నారు. సామాజిక మాధ్యమాలు, విదేశాల్లో కూర్చుని మాట్లాడేవాళ్లతో సహా ఇక్కడ కూ ర్చుని భవిష్యత్‌లో మేమొస్తాం.. ఏదో చేస్తాం అంటున్నారు. మీరు వచ్చినపుడు ఏం చేశారు? బెదిరిస్తే భయపడతాం అనుకుంటున్నారా? పార్టీ పెట్టి వచ్చామంటే సమాజం, ప్రజలు, రాష్ట్రం, దేశం మీద ఎంత కమిట్‌మెంట్ ఉండాలి. పద్ధతులు మా ర్చుకోండి. ఒక మాట అనాలంటే అనండి.. తప్పేమీ లేదు. కానీ గీతలు దాటి మాట్లాడితే మీ చేతులు ఇక ముద్రలు వేయడానికి ఉండవు. మీ చేతుల్లో గీతలు తీసేస్తాం. సీఎం చంద్రబాబు సమక్షంలో జరిగిన కలెక్టర్ల మీటింగ్‌లో రాష్ట్రంలో రౌడీయిజం, బెదిరింపులు వద్దని చెప్పాను. వైసీపీ నేతలకు చెబుతున్నా. వైసీపీ నుంచి మా పార్టీలోకి కొందరు నేతలు వచ్చారు. వాళ్లు బ్యాలెన్స్‌గానే ఉన్నారు. కానీ మీరు పాత పద్ధతిలోనే ఇష్టానుసారం చేస్తానంటే కుదరదు.' అని పవన్ అన్నారు.

# చొరబాటుదారుల ఏరివేతకే ఎస్ఐఆర్..

## కాంగ్రెస్‌పై మోదీ ఫైర్



**గువాహటి:డిసెంబర్ 20,ఆంధ్ర ప్రగతి ):**ఎన్నికల ప్రక్రియలో చొరబాటుదారులను దూరంగా ఉంచేందుకే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎన్నికల కమిషన్ చేపట్టిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. అయితే చొరబాటుదారులను కాపాడేందుకు కొందరు ద్రోహులు ప్రయత్నిస్తున్నారని తప్పుపట్టారు. చొరబాట్లను నిలిపివేసేందుకు కేంద్రం కఠిన చర్యలు తీసుకుంటోందని చెప్పారు. అసోంలోని గువాహటిలో శనివారంనాడు జరిగిన కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ, అసోం, ఈశాన్య రాష్ట్రాలకు దశాబ్దాలుగా కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ చేసిన తప్పిదాలను తాను సరిదిద్దుతున్నానని చెప్పారు.'కాంగ్రెస్ ప్రభుత్వాలు అసోం, ఈశాన్య రాష్ట్రాలను అభివృద్ధికి నోచకుండా పాపం మూటకట్టుకున్నాయి. తద్వారా ఐక్యత, భద్రత, సమగ్రత పరంగా దేశం భారీ మూల్యం చెల్లించుకుంది. కాంగ్రెస్ హయాంలో దశాబ్దాలుగా హింస కొనసాగుతూనే ఉంది. ఆ పరిస్థితిని గత పది, పన్నెండేళ్లలో అధిగమించి ముందుకు వెళ్తున్నాం. ఈశాన్య రాష్ట్రాల్లో హింసాత్మకంగా పేరుపడిన పలు జిల్లాలు ఈరోజు అభివృద్ధి బాట పడుతున్నాయి' అని మోదీ అన్నారు.చొరబాటు దారులకు కాంగ్రెస్ కొమ్ముకాసేదని, అడవులు, భూములు ఆక్రమించుకుని, అసోం భద్రత, ఉనికికి ప్రమాదకరంగా మారిన చొరబాటుదారులకు కాంగ్రెస్ రక్షణ కల్పించేందని ప్రధాని అన్నారు. దశాబ్దాలుగా ఈశాన్య రాష్ట్రాల్లో జరిగిన ఈ పొరపాట్లను బీజేపీ ప్రభుత్వం సరిదిద్దుతోందని అన్నారు.కాగా, ప్రధాని అసోం పర్యటనలో భాగంగా గౌహతిలోని లోకప్రియ గోపీనాథ్ బార్డోలోయ్ అంతర్జాతీయ విమానాశ్రయం కొత్త ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనాన్ని శనివారంనాడు ప్రారంభించారు. రూ.4,000 కోట్ల ఖర్చుతో నిర్మించిన ఈ టెర్మినల్ ఏడాదికి 1.3కోట్ల మంది ప్రయాణికులకు సేవలందించనుంది.

# జగన్ అక్రమాస్తుల కేసు విచారణ జడ్జి బదిలీ

## జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం.. మరింత జాప్యం!

**అమరావతి డిసెంబర్ 20,ఆంధ్ర ప్రగతి**

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సంబంధించిన అక్రమాస్తుల కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును విచారిస్తున్న నాంపల్లి సీబీఐ కోర్టు న్యాయమూర్తి బదిలీ కావడంతో, దశాబ్దాలుగా సాగుతున్న విచారణ మరింత ఆలస్యం కానుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

నాంపల్లి సీబీఐ కోర్టు న్యాయమూర్తిగా ఉన్న రఘురాం బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కొత్త న్యాయమూర్తిగా పట్టాభిరామారావును నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రస్తుత న్యాయమూర్తి ఈ నెల 22వ తేదీ తర్వాత రిలీవ్ కానుండగా, 29వ తేదీలోపు కొత్త న్యాయమూర్తి బాధ్యతలు స్వీకరించనున్నారు. దీంతో కొత్తగా బాధ్యతలు చేపట్టే న్యాయమూర్తి కేసును మళ్లీ మొదటి నుంచి అధ్యయనం చేయాల్సి ఉంటుంది. ఇది విచారణ ప్రక్రియపై ప్రభావం చూపిస్తుందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

గతంలో కూడా పలుమార్లు న్యాయమూర్తులు మారడం వల్ల జగన్ అక్రమాస్తుల కేసు విచారణ ముందుకు సాగడం లేదనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా ఈ కేసులో దాఖలైన డిశ్చార్జ్ పిటిషన్ల విచారణే ఇంకా పూర్తికాలేదు. ప్రధాన కేసు ట్రయల్ దశకు వెళ్లకుండా ఈ పిటిషన్లు అడ్డంకిగా ఉన్నాయని, వ్యూహాత్మకంగానే కేసులో జాప్యం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఈ కేసును వేగంగా విచారించి తీర్పు వెల్లడించాలని గతంలో సుప్రీంకోర్టు, హైకోర్టులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఆచరణలో అవి అమలు కావడం లేదు. తాజా పరిణామంతో విచారణ ఎప్పుడు పూర్తవుతుందనే అంశంపై మళ్లీ అనిశ్చితి నెలకొంది. కొత్తగా బాధ్యతలు చేపట్టబోయే న్యాయమూర్తి అయినా విచారణను వేగవంతం చేస్తారా? లేదా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# ఇతర మతాలను కించపరిస్తే శిక్షిస్తాం



(మొదటి పేజీ తరువాయి)

మానవ సేవే మాధవ సేవగా భావించి, ప్రేమను పంచి, శాంతిని పెంచాలనే సూక్తిని ఏసుక్రీస్తు ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేశారని కొనియాడారు. ద్వేషించే వారిని సైతం ప్రేమించాలంటూ ఆయన మానవాళికి మంచి సందేశమిచ్చారని తెలిపారు.జీసస్ జన్మించిన డిసెంబర్ నెలలోనే కాంగ్రెస్‌పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మించారనీ, రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం కూడా ఇదే నెలలో ఏర్పడిందని గుర్తుచేశారు. ఏసు ప్రభువు బోధనల స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. క్రిస్టియన్ మిషనరీలు ప్రభుత్వంతో పోటీపడి విద్య, వైద్యాన్ని ప్రాధాన్యతగా తీసుకొని పేదలకు అందించా యని కొనియాడారు. ఎవరెన్ని విధాలుగా ఇబ్బంది పెట్టినా, తమపై ఎంత దుష్ప్రచారం చేసినా, ఓర్పు, పట్టుదలతో శాంతిని కాపాడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని కల్పించామన్నారు.

50 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్‌ను అందించి పేదల కుటుంబా ల్లో వెలుగులు నింపామన్నారు. ఆనాడు ఆహార భద్రత చట్టాన్ని కాంగ్రెస్ తీసుకొచ్చిందనీ, ఈ రోజు అదే పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 3.10 కోట్ల మంది పేదలకు సన్న బియ్యాన్ని అందిస్తున్నామని వివరించారు. రైతు రుణమా ఫీ చేసి, సన్న వడ్లకు రూ.500 బోనస్ అందించటం ద్వారా వ్యవసాయాన్ని పండగ చేశామన్నారు. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించిందనీ, దానిలోని అంశాలను అమలు చేయటం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తామని చెప్పారు. అనంతరం వేడుకలకు విచ్చేసిన చిన్నారులకు సీఎం క్రిస్మస్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి మంత్రి లోకేశ్ హామీ

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగులు అనారోగ్య కారణాలతో మెడికల్ అన్‌ఫిట్ అయితే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని 2015లో ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసిందని, వైసీ పీ హయాంలో ఆ సర్క్యులర్‌ను అమలు చేయకపోవడంతో తీ వ్రంగా నష్టపోయామని వాపో యారు. టీడీపీ సానుభూతిపరులమనే కక్షతో వైసీపీ హయాం లో అప్పటి ఎమ్మెల్యే కాపు రామ చంద్రరావు ప్రోద్బలంతో తమపై నమోదు చేసిన అక్రమ కేసులను రద్దు చేయాలని అనంతపురం జిల్లా రాయదుర్గం మండలం ఆవులదట్ల గ్రామానికి చెందిన గొల్లా బ్రహ్మానందం విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లా పెదరావిపాడులో తమ రెండున్నర ఎకరాల భూమిని వైసీపీకి చెందిన బి.నాగిరెడ్డి, బి.శివరామిరెడ్డి ఆక్రమించారని, విచారించి తగిన న్యాయం చేయాలని ముండ్లమూరు మండలం నాయుడుపాలేనికి చెందిన ఎం.శారదాంబ, ఎం.సునీత కోరారు.

# మళ్లీ అధికారంలోకి వస్తే ఏం చేయాలో జగన్‌కు పక్కా ప్లాన్ ఉంది

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, అనంతరం మీడియాతో మాట్లాడారు.

అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజలు జగన్ వెంటే ఉంటారని సజ్జల ధీమా వ్యక్తం చేశారు. "ప్రజలకు మేలు చేసేది జగన్ ఒక్కరేనని కోట్లాది మంది నమ్ముతున్నారు. అందుకే తన ఐదేళ్ల పాలనలో అందరికీ మేలు చేశారు. ఏదో ఆశించి ఆయన సహాయం చేయరు. తన వల్ల ప్రజలకు ఎంత మంచి జరుగుతుందనే నిత్యం ఆలోచిస్తారు" అని తెలిపారు. ఓదార్పు యాత్ర సమయంలోనూ, కరోనా కష్టకాలంలోనూ జగన్ ప్రజలకు అండగా నిలిచిన తీరును సజ్జల గుర్తుచేశారు.జగన్ ఏనాడూ పబ్లిసిటీ కోరుకోలేదని, పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి కాలనీలు సృష్టించారని, 17 మెడికల్ కాలేజీలు, పోర్టులు, హార్బర్లు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ప్రచారం చేసుకోలేదని అన్నారు. చంద్రబాబు తన 18 నెలల పాలనలోనే రూ.2.70 లక్షల కోట్లు అప్పు చేశారని, కానీ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఆర్థికవేత్తలే ఆశ్చర్యపోయేలా జగన్ తన ఐదేళ్ల పాలనను సాగించారని సజ్జల ప్రశంసించారు.

# విద్యార్థుల్లో వ్యక్తిగతపరిశుభ్రతే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అమలు చేస్తున్నారు. మరోవైపు చంద్రబాబు తాళ్లపాలెంలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కాలినడకన వెళ్లి గ్రామంలో స్వచ్ఛత పనులను పరిశీలించారు. అంతకు ముందు తాళ్లపాలెం వచ్చిన చంద్రబాబుకు తెదేపా నాయకులు ఘన స్వాగతం పలికారు. హెలిప్యాడ్ వద్ద ఆయనకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి అనిత, అనకాపల్లి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తదితరులు స్వాగతం పలికారు. తాళ్లపాలెం సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలకు చేరుకున్న సీఎం.. అక్కడి విద్యార్థినులతో మాటామంతి నిర్వహించారు. రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ముస్తాబు కార్నర్‌ను పరిశీలించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అల్లూరి జిల్లా కలెక్టర్ ఒక మంచి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. ముస్తాబు కార్యక్రమం ద్వారా కొత్త విధానం తెచ్చారన్నారు. మంత్రి నారా లోకేష్, అలాగే మంత్రులు మంచి కార్యక్రమాలు తీసుకొచ్చారని అన్నారు. పిల్లల బంగారు భవిష్యత్ బాధ్యత తనది అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక విద్యార్థినిలతో మాటామంతిలో భాగంగా సీఎం ముందు విద్యార్థిని గుణ శ్రీవల్లి మాట్లాడింది. ముస్తాబు కార్యక్రమం చాలా మంచి కార్యక్రమని. పరిశుభ్రత పెంపోందించే కార్యక్రమమని పేర్కొంది. సోషల్ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపాల్ కావాలని ఉందని ఈ సందర్భంగా శ్రీవల్లి తన గోల్‌ను సీఎం ముందు తెలియజేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో ముస్తాబు కార్యక్రమం నేటి నుంచే అమలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన పెంచేలా ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కూడా దీనిని అమలు చేసేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది.

# సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణా జిల్లాలోని తోట్లవల్లూరు మండలంలో మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం పర్యటించారు. పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజాతో కలిసి తోట్లవల్లూరు గ్రామంలోని రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోత కోసి కుప్ప నూర్పిడి చేస్తున్న రైతులు.... కల్లాల్లో ధాన్యం ఆరబోసిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతు సమస్యలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని తెలిపారు. రైతుకు మేలు జరగాలని కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దుకుంటామని.. అవి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎప్పటికప్పుడు రైతాంగ సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. రికార్డు స్థాయిలో కృష్ణా జిల్లాలో మొట్టమొదటిసారి 11 ట్రైన్లు పెట్టి ధాన్యం ఇతర జిల్లాలకు తరలించారని తెలిపారు. జిల్లాలో మిల్లుల సామర్థ్యం తక్కువగా ఉండడంతో రాష్ట్రంలో 106 మిల్లుల నిర్వాహకులు కృష్ణాజిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేలా వేసులుబాటు కల్పించామని చెప్పారు. భారీ ఎత్తున జరిగిన ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని రైతాంగాన్ని వివరించాలని ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ధాన్యం రైతులు ప్రభుత్వానికి అమ్మితే కనీస మద్దతు ధర తప్పక అందుతుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలులో రైతుకు సహాయంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని అన్నారు. 24 గంటల్లోపే విక్రయించిన ధాన్యం నగదును రైతు ఖాతాలో జమ చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 21 డిసెంబర్ 2025

## పరిశుభ్రతను జీవితశైలిగా మార్చుకోవాలి.

### కలెక్టరేట్‌లో స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం.

### జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 20:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని పరిశుభ్రతను జీవితశైలిగా మార్చుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ పేర్కొన్నారు. శనివారం నంద్యాల కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ మాట్లాడుతూ...ప్రతి నెల మూడవ శనివారం రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. పరిశుభ్రత అనేది ఒక్కరోజు లేదా ఒక్క నెలలో జరిగే కార్యక్రమం కాదని, అది ప్రతి ఒక్కరి జీవితంలో భాగంగా మారాలని తెలిపారు. మన రాష్ట్రాన్ని, జిల్లాను, మండలాన్ని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోగలమన్నారు. పరిశుభ్రత లోపిస్తే అనేక ఆరోగ్య, పర్యావరణ సమస్యలు ఎదురవుతాయని పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా, సామాజిక కర్తవ్యంగా భావించి ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకర జీవనానికి, సమాజ అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ సిబ్బంది కార్యాలయ ప్రాంగణంలో చెత్త తొలగించి మొక్కల సంరక్షణ, పరిసర పరిశుభ్రత వంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. అనంతరం డిఆర్ఓ రాము నాయక్, అధికారులు, సిబ్బందితో కలిసి స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

## రాష్ట్రస్థాయి విజయోత్సవంలో 2025లో.. న్యూక్లియస్ కళాశాల విద్యార్థిని ప్రతిభ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 20:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో కె.యల్ యూనివర్సిటీ, వద్దేశ్వరం, గుంటూరు నందు డిసెంబర్ 18 నుండి 20 వరకు రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాలు - ఆంధ్ర యువ సంకల్ప్ 2025 కార్యక్రమం లో భాగంగా జానపద నృత్యలు, జానపద గీతాలు, కవితా రచన, కథా రచన, సైన్స్ మేళా, చిత్రాలేఖనం అంశాలలో నిర్వహించిన పోటీలకు నంద్యాల జిల్లా మొదటి స్థానంలో నిలిచిన విజేతలు పాల్గొన్నారు. ఇందులో న్యూక్లియస్ జూనియర్ కాలేజీ నంద్యాల లో ఇంటర్మీడియట్ 2 వ సంవత్సరం విద్యార్థిని వి.శ్రావణి కి పెయింటింగ్ అంశం లో 3 స్థానం లో నిలిచి రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసా పత్రము అందుకున్నారు. కర్నూలు & నంద్యాల జిల్లా బృందానికి సెట్కూరు పర్యవేక్షకులు శ్రీ శ్యామ్ బాబు టీమ్ మేనేజర్ గా వ్యహరించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం.

### 100మందికి పైగా కంటి పరీక్షలు.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ డిసెంబర్ 20:** మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయానంద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంలో దాదాపుగా 100 మంది పైగా కంటి పరీక్షలు చేశారు. వారిలో 29 మందికి పైగా కంటి శుక్లం కంటిపొర గుర్తించి వారికి ఆపరేషన్ చేయించుకోమని చెప్పడం జరిగింది. ఆధార్ కార్డు ఆరోగ్య ఈ హెచ్ ఎస్ కార్డు ఉన్నవారికి ఉదయానంద్ హాస్పిటల్ లో ఆపరేషన్స్ చేస్తామన్నారు. మిగిలినవారికి మందులు ఉచితంగా పంపిణీ చేసారు,కంటి అద్దాలు వాడమని చెప్పడం జరిగింది. శిబిరంలో ఉదయానంద హాస్పిటల్ అప్టోమెట్రిస్ట్ ప్రవీణ్,మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ అశోక్, కంటి వైద్యాధికారి సౌమ్య రెడ్డి, కంటి పరీక్షాన్ని పనులు ప్రవీణ్ కుమార్, కంటి వైద్య సిబ్బంది ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి.

### మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి.




**ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 20:** రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ.. నేలలో సూక్ష్మ పోషకాల శాతం తక్కువగా ఉందని, రైతులు సేంద్రీయ,పచ్చి రొట్టె ఎరువులు వాడుట ద్వారా నేలలో సూక్ష్మ దాతు లోపాలను నివారించుకోవచ్చు అన్నారు. చౌడు ఎక్కువగా ఉన్న నేలలను జిప్సం, పచ్చి రొట్టె ఎరువులు నిరంతరాయంగా వాడుట ద్వారా బాగు చేసుకోవచ్చని తెలిపారు. మట్టి పరీక్ష ద్వారా నేలలో స్థూల, సూక్ష్మ పోషకాలు శాతాన్ని తెలుసుకోవచ్చు నని , తద్వారా భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడటం ద్వారా వ్యవసాయంలో ఖర్చు తగ్గించుకోవడంతో పాటు నేల, పర్యావరణ కాలుష్యాన్ని కూడా తగ్గించుకోవచ్చు అన్నారు. వరి పంటలో సమగ్ర సస్యరక్షణ, సమగ్ర పోషక యాజమాన్యం పద్ధతులను ఆచరించుట ద్వారా ఖర్చును తగ్గించుకొని అధిక దిగుబడులు పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో భార్గవి లత, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి,పశువైద్యాధికారి డాక్టర్ శివానంద్, గ్రామ ఉద్యాన అధికారి విశ్వద, బిజెపి నాయకులు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ముబారక్ చికెన్ మరియు ఎగ్ సెంటర్ 5వ బ్రాంచ్ ను ప్రారంభం.

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిడిపి యువ నాయకులు ఏన్ ఎండి. ఫయాజ్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి. మైనార్టీ వెల్ఫేర్ డైరెక్టర్ మనియార్ ఖలీల్









**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 20:** నంద్యాల పట్టణంలోని ఫరూక్ నగర్‌లో ఉన్న ముబారక్ చికెన్ మరియు ఎగ్ సెంటర్ తన 5వ నూతన బ్రాంచ్‌ను శనివారం అత్యంత వైభవంగా ప్రారంభించింది. ఈ సంస్థ స్థాపించి 40 ఏళ్లు పూర్తయిన సందర్భంగా (40వ వార్షికోత్సవం) ఈ సరికొత్త బ్రాంచ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ముబారక్ చికెన్ మరియు ఎగ్ సెంటర్ నిర్వాహకుడు మరియు 19వ వార్డు టిడిపి ఇంచార్జి షేక్ మహమ్మద్ రఫీ (మున్నా) తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ మరియు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి ,ఆంధ్రప్రదేశ్ మైనారిటీ ఫైనాన్స్ డైరెక్టర్ మణియార్ ఖలీల్ అహ్మద్ విచ్చేసి రిబ్బన్ కత్తిరించి షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ నిరుద్యోగులు కేవలం ఉద్యోగాల కోసమే ఎదురుచూడకుండా, ఇలాంటి స్వయం ఉపాధి రంగాలలో రాణించడం అభినందనీయమన్నారు. ముబారక్ చికెన్ సెంటర్ వారు నాణ్యమైన చికెన్ మరియు గుడ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమని పేర్కొన్నారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ, వ్యాపార పరంగా ఈ సంస్థ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఫయాజ్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు షేక్ మహమ్మద్ రఫీ (మున్నా) మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా నాణ్యమైన చికెన్ మరియు గుడ్లను అందిస్తూ వినియోగదారుల నమ్మకాన్ని చూరగొన్నామని, వారి ఆదరణతోనే నేడు 5వ బ్రాంచ్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం ఎన్జీవో కాలనీలో మెయిన్ బ్రాంచ్ ఉండగా, బొమ్మలసత్రం, గిరినాథ్ సెంటర్, వెలుగుడు ప్రాంతాలలో కూడా తమ బ్రాంచ్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే జి రామ్ జి బిల్లును ఉపసంహరించుకోవాలి




**.ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 20:** వామపక్ష పార్టీల పిలుపు ఉపాధి హామీ పథకాన్ని ఊపిరి తీసే జిరాంజి బిల్లుకు వ్యతిరేకంగా 22వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించాలని వామపక్ష పార్టీలు పిలిపిచ్చాయి. ఈ సందర్భంగా వామపక్ష పార్టీ నాయకులు టి రమేష్ కుమార్, బాబా ఫక్రుద్దీన్, టి రామచంద్రుడు,మురళి,శ్రీను, నరసింహ నాయక్, బాలవెంకట్, లక్ష్మీదేవి, మార్క్ ఎంఆర్ నాయక్ శ్రీనివాసరెడ్డి,తదితరులు మాట్లాడుతూ వామపక్షాల పోరాటంతో గతంలో యూపీఐ ప్రభుత్వంలో ఈ ఉపాధి హామీ పథకాన్ని సాధించడం జరిగిందని, ఈ పథకం వల్ల పేదల జీవితాలు కొంతైనా మెరుగుపడ్డాయని ఇతర పనులకు కూడా ఈ పథకం వల్ల కూలి పెరిగిందని అటువంటి ఉపాధి హామీ పథకం యొక్క ఊపిరిని తీసే పద్ధతిలో బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి అనేక ప్రయత్నాలు చేస్తుందని వారన్నారు. నిధులు తగ్గించడం యంత్రాలు ఉపయోగించడం నిధులను పక్కదారే మళ్ళించడం లాంటి అనేకం చేసిందని వారన్నారు. 100 రోజుల పని గ్యారంటీ పథకంగా ఉన్న 40 రోజుల మించి ఎక్కడ పని చూపించలేదని వారన్నారు. మన జాతిపిత మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న ఈ ఉపాధి పథకాన్ని మహాత్మా గాంధీ పేరు తొలగించి జి.రాంజీ పథకం పేరు తో కొత్త బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి ఆమోదింప చేసుకున్నారు. ప్రతిపక్షాల నిరసనలు సైతం లెక్కచేయకుండా వారి గొంతును నొక్కారు..ఈ బిల్లులో పేరుకు వంద రోజుల నుంచి 125 రోజుల వరకు పని దినాలు పెంచుతామని చెప్పిన గత అనుభవం రీత్యా ఎక్కడ 40రోజుల పని కూడా జరిగిన పాపాన పోలేదు. రోజులు పెంచినా కేంద్రం నిధులు మాత్రం పెంచలేదు. మరోవైపు గతంలో కేంద్రము 90% రాష్ట్ర వాటా పది శాతంగా ఉండేటువంటి పథకమును మార్చి కేంద్రం 60% రాష్ట్రం 40% వాటగా నిర్ణయించిందన్నారు. 10% వాటా కూడా గతంలోకి రాష్ట్ర ప్రభుత్వాలు కట్టలేని పరిస్థితిలో ఉండగా 40 శాతం పెంచడం వల్ల ఇక భవిష్యత్తులో రాష్ట్ర వాటా ఇవ్వదు. రాష్ట్రం నిధులు ఇవ్వలేదని కేంద్రం కూడా నిధులు ఇవ్వకుండా ఈ పథకాన్ని నీరు కార్చేచేందుకు కుట్ర పన్నుతున్నారని వారన్నారు. కావున ఈ బిల్లు ఉపాధి హామీ పథకం నీరుగాచే పద్ధతిలో ఉందని వెంటనే ఈ బిల్లును ఉపసంహరించుకునేలాగా 22వ తేదీ జిల్లా కార్యాలయం వద్ద కలెక్టర్ కార్యాలయం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరుగుతుందని వామపక్షాల రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించారు.

## రాయలసీమ-ప్రకాశం జిల్లాల అభివృద్ధికి స్పష్టత అవసరం.

### హార్టికల్చర్ మిషన్ అమలుపై అనుమానాలు నివృత్తి చేయాలి.

### ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు లేఖ వ్రాసిన బొజ్జా దశరథరామిరెడ్డి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 20:** రాయలసీమ, ప్రకాశం జిల్లాల అభివృద్ధికి హార్టికల్చర్ మిషన్ కింద నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరడాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి స్వాగతించారు. శనివారం నంద్యాల సమితి కార్యాలయంలో కార్యవర్గ సభ్యులతో జరిగిన సమావేశంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూ..హార్టికల్చర్ హబ్ ద్వారా చేపట్టే మౌలిక సదుపాయాల నిర్మాణాలు రైతుల జీవనాన్ని మార్చగలవన్న ముఖ్యమంత్రి ప్రకటన రాయలసీమ ప్రజల్లో ఆశలు రేకెత్తించిందని పేర్కొన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం 2025-26 బడ్జెట్‌లో పూర్వోదయ పథకం కింద ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్‌ల అభివృద్ధికి, రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న వెనకబడిన జిల్లాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించినప్పటికి, ఇప్పటివరకు స్పష్టమైన కార్యాచరణ కనిపించడం లేదని విమర్శించారు. ఇది హార్టికల్చర్ మిషన్ అమలుపై రాయలసీమ వాసుల్లో అనుమానాలు రేకెత్తిస్తోందన్నారు. ఇదే సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉందని ముఖ్యమంత్రి కేంద్రానికి నివేదించడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత అభివృద్ధి ప్రణాళికల్లో జరిగిన లోపాల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్రమంగా దిగజారిందన్న భావన బలపడుతోందనీ.. ఈ ఆర్థిక సంక్షోభం కారణంగా రాయలసీమలో ఇప్పటికే నిర్మిత ప్రాజెక్టులతో పంటపొలాలకు నీటి కనెక్టివిటీకి స్వల్ప నిధులు కూడా కేటాయించలేని పరిస్థితి నెలకొందని వివరించారు. అలగనూరు రిజర్వాయర్, అన్నమయ్య ప్రాజెక్టు వంటి కీలక ప్రాజెక్టుల పునరుద్ధరణకు అనేక సంవత్సరాలుగా నిధులు కేటాయించకపోవడం, అత్యంత కీలకమైన శ్రీశైలం ప్రాజెక్టులో ఏర్పడిన లోపాలను సరిదిద్దేందుకు అవసరమైన నిధుల కేటాయింపులో కూడా నిర్లక్ష్యం కనిపిస్తోందని ఇది అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితి 'పులి మీద సవారీ' చేసినట్టుగా మారుతున్న నేపథ్యంలో, ప్రభుత్వం ఎలాంటి భేషజాలకు పోకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఒక శ్వేతపత్రంను వెంటనే విడుదల చేయాలని బొజ్జా ప్రభుత్వాన్ని కోరారు. అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రజల ముందుకు తీసుకురావాలనీ..అలాగే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి అవసరమైన సమగ్ర చర్చలు జరపాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలో జరిగిన తప్పులను సకాలంలో సరిదిద్దకపోతే మరింత నష్టపోయే ప్రమాదం ఉందనీ.. అలాంటి పరిస్థితి రాకముందే ప్రభుత్వం మేల్కొని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే దిశగా దృఢ నిర్ణయాలు తీసుకోవాలని దశరథరామిరెడ్డి సూచిస్తూ, ముఖ్యమంత్రి కి ఒక విజ్ఞాపన పత్రాన్ని పంపించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు యర్రం శంకర రెడ్డి, చెరుకూరి వెంకటేశ్వరనాయుడు, ఏరువ రామచంద్రారెడ్డి, న్యాయవాది అసదుల్లా, మనోజ్ కుమార్ రెడ్డి, జానో జాగో కన్వీనర్ మహబూబ్ భాష, పట్నం రాముడు తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల్ల అడవిలో..
# ఏ (వె)దురు' లేని అక్రమాలు..!

**అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న వెదురు..! -యథేచ్ఛగా నిత్యం బొలెరో వాహనాలలో వెదురు అక్రమ రవాణా.**

**అటవీశాఖ అధికారుల కనుసైగల్లోనే ఇదంతా జరుగుతుందా.?**

**ఆంధ్ర ప్రగతి మహానంది, డిసెంబర్ 20:**నిత్యం నల్లమల అడవిలో నుండి బొలెరో వాహనాలలో వెదురు అక్రమ రవాణా జరుగుతున్న చోద్యం చూస్తున్న అటవీశాఖ అధికారులు. తాజాగా నంద్యాల రేంజ్ లోని మహానంది పుణ్యక్షేత్రం ఆవరణలోని పార్వతీపురం కాలనీ ఆర్చి పక్కన ఉన్న అటవీ ప్రాంతం నుండి నిత్యం వాహనాల, వాహనాల మీద వెదురు అక్రమన రవాణా జరుగుతుంది. శనివారం నాడు పక్కనే ఉన్న అటవీ ప్రాంతంలో భారీ ఎత్తున వెదురును డంపింగ్ చేసి ఉండటం తీవ్ర దుమారం లేపుతుంది. నిత్యం బొలెరో వాహనాలలో భారీ ఎత్తున వెదురు అక్రమన రవాణా చేస్తున్న అటవీ శాఖ అధికారులు



చూస్తూ ఉండటం పలు విమర్శలకు దారితీస్తుంది. ఇదంతా అటవీ శాఖ అధికారుల కనుసైగల్ లోనే జరుగుతుందా? లేక నిజంగా అటవీశాఖ అధికారులకు తెలియకుండా జరుగుతుందా? అని స్థానికులు చర్చించుకుంటున్నారు. అటవీ శాఖ కార్యాలయం ముందే వెదురు అక్రమ రవాణా జరుగుతుండటం మరీ గమనార్హంగా మారింది. ఏది ఏమైనా అటవీ శాఖ ఉన్నతాధికారులు అటవీ సంపదను ఇలా అడ్డదారుల్లో తరలిస్తుండడంపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు కు
## అవార్డు రావడం రాష్ట్ర ప్రజలకి గర్వకారణం

**- 38 వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 20:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు,కు ఎకనామిక్ టైమ్స్ ప్రతిష్టాత్మకమైన బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ - 2025 అవార్డు ప్రకటించడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని 38 వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. అంతరం వారు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి అస్తవ్యస్త పాలనలో అన్ని రంగాలలో వెనుకబడిపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమపాళ్లలో అమలు చేస్తూ ముందుకు తీసుకెళుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రపంచ స్థాయి నాయకుడని కొనియా డారు.పారిశ్రామిక అభివృద్ధిలో అట్టడుగు చేరిన రాష్ట్రాన్ని చంద్రబాబు తన పాలనా దక్షతతో పారిశ్రామికంగా పరుగులు పెట్టిస్తున్నారని ప్రశంసించారు. తన 18 నెలల పాలనలో



రాష్ట్రానికి రూ. 10.70 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి అటు పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతో పాటు ఇటు నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ఘనత చంద్రబాబు,కి దక్కిందన్నారు ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాదును అభివృద్ధి చేసిన చంద్రబాబు, ఇప్పుడు మన రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో అగ్రస్థానంలో నిలబెడతారనటం అతిశయోక్తి కాదన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు. రాష్ట్రాన్ని ఐటి రంగంలో అగ్ర పధాన నిలబెట్టేందుకు కృషి చేస్తున్న మంత్రి నారా లోకేష్ లకు రాష్ట్ర ప్రజలందరూ అండగా ఉండాలని 38 వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి అభినందనలు తెలియజేశారు.

## ఆదివారం పోలియో చుక్కలను
## తప్పనిసరిగా వేయించాలి.

**డోన్ ఆర్డిఓ కె పి. నరసింహులు.**

**డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్.మెడికల్ ఆఫీసర్స్**

**డాక్టర్ చెన్నకేశవులు, డాక్టర్ మహేష్.**

**సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి**

**.ఆంధ్ర ప్రగతి డోన్ డిసెంబర్ 20:** డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ చెన్నకేశవులు, డాక్టర్ మహేష్ అధ్యక్షతన పల్స్ పోలియో ర్యాలీ. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డోన్ ఆర్డిఓ కె పి. నరసింహులు పాల్గొన్నారు. పాతబస్టాండ్ లో మానవహారంనిర్వహించి ర్యాలీ జరిపి పల్స్ పోలియో పై అవగాహణ కల్పించారు. పట్టణంలోని పాతబస్టాండ్ లో డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో డోన్ ఆర్డిఓ కె పి. నరసింహులు, డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, ,సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చెన్నకేశవులు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు చిన్న పిల్లలందరికి ఈనెల 21వ తారీఖున అనగా రేపు ఆదివారం పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించి వాళ్లను శాశ్వత అంగవైకల్యం నుంచి కాపాడుకుందామని డిసెంబర్ 21 పోలియో దినం




సందర్భంగా అప్పుడే పుట్టిన బిడ్డనుండి ఐదు సంవత్సరముల లోపు చిన్నారులకు బూత్ స్థాయిలో పోలియో చుక్కలు వేస్తారు. ఆరోజు పలు కారణాల వల్ల పోలియో చుక్కలు వేసుకోలేకపోయినా పిల్లలకు తిరిగి ఈనెల 22,23 వ తేదీల్లో ఇంటింటికి వెళ్లి పోలియో బృందాలు పోలియో చుక్కలు వేస్తుందని భారతదేశం పోలియో రహిత దేశం అయినప్పటికీ మళ్లీ పోలియో రాకుండా ఉండేందుకు తగు ముందు జాగ్రత్తల్ని తీసుకోవాలని డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సచివాలయ సెక్రెటరిలు, మెప్మా సిబ్బంది, ఆశావర్కర్లు మరియు స్వయం సహాయక బృందాల సభ్యులు,విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ పల్స్ పోలియోలో పాల్గొనే హెల్త్ సెక్రటరీలకు, సెక్రటరీలకు అందరికీ పలు సూచనలు చేశారు.

## జగన్ బర్త్‌డే ఫ్లెక్సీలో కేసీఆర్, కేటీఆర్..
## తాడేపల్లిలో వైరల్ అవుతున్న కటౌట్!

**డిసెంబర్ 20 ఆంధ్ర ప్రగతి**

వైసీపీ అధినేత జగన్ పుట్టినరోజును జరుపుకోబోతున్నారు. ఈ సందర్భంగా ఆయన నివాసం ఉండే తాడేపల్లిలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. వాటిలో ఓ కటౌట్ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. ఈ కటౌట్‌లో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన తనయుడు కేటీఆర్ కనిపించడమే దీనికి కారణం.జగన్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు




తెలుపుతూ ఈ కటౌట్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో జగన్ సమరశంఖం పూరిస్తుండగా, ఆయన వెనుక కేసీఆర్, కేటీఆర్ చిరునవ్వులు చిందిస్తున్నట్లుగా ఉంది. ఈ అనూహ్యమైన కాంబినేషన్ చూసిన స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి.2019లో జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కేసీఆర్‌తో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. చంద్రబాబు వీరికి ఉమ్మడి రాజకీయ ప్రత్యర్థి కావడంతో ఇరువురు నేతలు పలు సందర్భాల్లో ఒకరికొకరు సహకరించుకున్నారు. జగన్ ప్రమాణ స్వీకారానికి కేసీఆర్ హాజరుకావడం, ఇటీవలే కేసీఆర్‌కు హిప్ సర్జరీ జరిగినప్పుడు జగన్ స్వయంగా హైదరాబాద్ వెళ్లి పరామర్శించడం వారి మధ్య ఉన్న బంధాన్ని తెలియజేస్తుంది.

## 'మెప్మా - నిపుణ' మెగా జాబ్ మేళాను
## ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్.









**ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 20:**నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ పీజీ కళాశాల ప్రాంగణంలో శనివారం "మెప్మా - నిపుణ మెగా జాబ్ మేళా" ను ఘనంగా నిర్వహించారు . నిపుణ మరియు మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపి రాష్ట్ర యువ నాయకులు ఎన్.ఎం.డి. ఫయాజ్, రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి, మెప్మా పీడీ వెంకట దాస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్ మేళాను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ "ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు తలుపు తట్టినప్పుడు వాటిని వదులుకోకూడదని . నిరుద్యోగ యువతకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మరియు మెప్మా కలిసి ఒకే వేదికపైకి ఇన్ని బహుళజాతి కంపెనీలను తీసుకురావడం అభినందనీయని . యువత తమలో ఉన్న ప్రతిభను గుర్తించి, ఆత్మవిశ్వాసంతో ఇంటర్వ్యూలను ఎదుర్కోవాలన్నారు. "కేవలం డిగ్రీ పట్టాలు ఉంటే సరిపోదని, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా నైపుణ్యాలను (స్కిల్స్) మెరుగుపరుచుకోవాలన్నార. నిరంతరం నేర్చుకునే తత్వం ఉన్నవారికే కార్పొరేట్ రంగంలో మంచి గుర్తింపు లభిస్తుందని . స్థానిక యువతకు స్థానికంగానే ఉపాధి కల్పించడమే ఈ మేళా యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి విద్యార్థి ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, ఈరోజు చిన్న ఉద్యోగంలో చేరినప్పటికీ, నిరంతర కృషి, పట్టుదలతో పని చేస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమవుతుందన్నారు. యువత తమ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మెప్మా మరియు నిపుణ సంస్థల ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించిన యువతకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. తమ కళాశాల వేదికగా ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. చదువుకున్న ప్రతి యువకుడికి, యువతికి ఒక గౌరవప్రదమైన ఉద్యోగం లభించాలనేది మా ఆశయమని అందుకే విద్యార్థుల ముంగిటకే ఉద్యోగ అవకాశాలను తీసుకురావాలనే లక్ష్యంతో మెప్మా మరియు నిపుణ సంస్థలతో కలిసి ఈ 'మెగా జాబ్ మేళా'ను ఏర్పాటు చేశామన్నారు. నంద్యాల జిల్లాలోని యువతలో అద్భుతమైన తెలివితేటలు ఉన్నాయని. సరైన వేదిక దొరికితే వారు ప్రపంచ స్థాయిలో రాణించగలరన్నారు. ఇంటర్వ్యూలలో పాల్గొనే అభ్యర్థులు ఆత్మవిశ్వాసంతో వ్యవహరించాలని, ఒక్కసారి అవకాశం రాకపోయినా నిరాశ చెందకుండా, మనలో ఉన్న లోపాలను సరిదిద్దుకుని ముందుకు సాగాలన్నారు. రామకృష్ణ విద్యాసంస్థలు కేవలం నాణ్యమైన విద్యకే కాకుండా, విద్యార్థుల కెరీర్ గైడెన్స్ మరియు ప్లేస్‌మెంట్స్ విషయంలో కూడా ఎప్పుడూ ముందుంటాయన్నారు.మెప్మా పీడీ వెంకట దాస్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రైవేట్ రంగంలో మంచి అవకాశాలు కల్పించేందుకు మెప్మా నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.ఈ మేళాలో హెచ్ బి డి ఫైనాన్షియల్ సర్వీసెస్, యాక్సిస్ బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్, రిలయన్స్ జియో, పేటీఎం, మెడ్‌ప్లస్, జస్ట్‌డయల్, అమర రాజా, ఎన్ఐఐటి, సువిధా స్టాఫింగ్ సొల్యూషన్స్ వంటి దాదాపు 15 కు పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించాయి.ఈ కార్యక్రమంలో నిపుణ ప్రతినిధులు, కళాశాల అధ్యాపక బృందం , టిడిపి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

## శ్రీ సంకల్ప ఒలంపియాడ్ స్కూల్లో ఘనంగా
## మాస్టర్ చెఫ్ ఫైర్లెస్ వంటకాల పోటీలు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ డిసెంబర్ 20:**

శ్రీ సంకల్ప ఒలింపియాడ్ స్కూల్‌లో వినూత్నంగా జరిగిన మాస్టర్ చెఫ్ ఫైర్ లెస్ వంటకాల పోటీ ఘనంగా నిర్వహణ,పిల్లల్లో జీవన నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు కుటుంబ బంధాలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో బాలాజీ కాంప్లెక్స్‌లోని శ్రీ సంకల్ప ఒలింపియాడ్ స్కూల్ లో మాస్టర్ చెఫ్ ఫైర్ లెస్ వంటకాల పోటీని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవనీయులైన పాఠశాల చైర్మన్ శ్రీ సుధాకర్, ఆయన సతీమణి శ్రీమతి రమ్యా రెడ్డి ,ప్రిన్సిపాల్ దివ్య కోషి మరియు క్లినికల్ డైటిషన్ మఖరం గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ నుండి శ్రీమతి కృష్ణ మూర్తి గారు ముఖ్య అతిథులుగా హాజరై పాల్గొన్నవారిని ఉద్దేశించి ప్రసంగించారు.ఈ పోటీ యొక్క ప్రధాన లక్ష్యం వంట



చేయడం అనేది తల్లుల బాధ్యత మాత్రమే కాదు; ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సిన ప్రాథమిక జీవన నైపుణ్యం అనే విషయాన్ని పిల్లలకు మరియు తల్లిదండ్రులకు తెలియజేయడం. అలాగే ఇంటి నిర్వహణలో తల్లి ఎలా అనేక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తుందో అవగాహన కల్పించడం, తండ్రులు తమ పిల్లలతో విలువైన సమయాన్ని గడపడానికి ప్రోత్సహించడం కూడా ఈ కార్యక్రమ లక్ష్యంగా ఉంది. పోటీలో పాల్గొన్న తండ్రిబిడ్డల బృందాలు అగ్నిని ఉపయోగించకుండా ఆరోగ్యకరమైన, పోషక విలువలు గల వంటకాలను తయారు చేసి, వాటి పోషక ప్రయోజనాలను స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల యాజమాన్యం అవసరమైన అన్ని సౌకర్యాలను అందించి, పాల్గొన్న వారిని ఉత్సాహపరిచింది.కార్యక్రమ థీమ్‌కు అనుగుణంగా పాఠశాల వాతావరణాన్ని ఆకర్షణీయంగా అలంకరించగా, పాల్గొన్నవారి ఉత్సాహంతో పోటీ ఉల్లాసంగా కొనసాగింది. ఈ వినూత్న ఆలోచనకు మరియు తమ పిల్లలతో కలిసి పాల్గొనే అవకాశాన్ని కల్పించినందుకు పోటీదారులు పాఠశాల యాజమాన్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ శాంతినికేతన్ స్కూల్‌లో ఘనంగా "మ్యాథ్స్ అండ్ మైండ్ కార్నివల్" ప్రారంభం.









**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 20:** నంద్యాల పట్టణంలోని క్రాంతినగర్‌లో ఉన్న శ్రీ శాంతినికేతన్ స్కూల్లో "మ్యాథ్స్ అండ్ మైండ్ కార్నివల్" కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం రెండు రోజుల పాటు నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా పాఠశాల చైర్మన్ శ్రీ సుధాకర్ సర్ హాజరై, రిబ్బన్ కట్టింగ్ ద్వారా కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. అనంతరం దీప ప్రజ్వలనంతో కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు గణిత అంశాలపై ఆధారిత నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థుల ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు తయారు చేసిన అద్భుతమైన గణిత వర్కింగ్ మోడల్స్, చార్ట్స్, పజిల్స్ మరియు గణిత ఆటలు సందర్శకులను విశేషంగా ఆకర్షించాయి. ఈ ఎగ్జిబిషన్‌కు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై, విద్యార్థుల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీ సుధాకర్ సర్ మాట్లాడుతూ, విద్యార్థుల సృజనాత్మకతను మరియు శ్రమను ప్రశంసించడంతో పాటు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గణిత ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో తార్కిక ఆలోచనా శక్తిని పెంపొందిస్తాయని ఆయన అన్నారు. మ్యాథ్స్ అండ్ మైండ్ కార్నివల్" పాఠశాలలో విద్యకు కొత్త దిశను చూపించిన కార్యక్రమంగా నిలిచి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో ఘన విజయాన్ని సాధించిందని పాఠశాల యాజమాన్యం వెల్లడించింది.











## 19వ వార్డు ఇంచార్జ్ మున్నా మరింత గొప్పగా ఎదగాలి.

### 38వ వార్డ్ టిడిపి ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 20:** మా మిత్రుడు మా శ్రేయోభిలాషి మా ఆత్మీయ బంధువు నస్యం ఫ్యామిలీకి ముఖ్య అనుచరుడు 19 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గా పనిచేయుచున్న మా సోదరుడు షేక్ మున్నా గారు ఫరూక్ నగర్ నందు ముబారక్ చికెన్ సెంటర్ 5వ బ్రాంచ్ ఓపెన్ చేసిన శుభ సందర్భంగా ఆయనను సత్కరించి రాబోవు రోజుల్లో ఎంతో ఉన్నత స్థానాలకు ఎదగాలని 5 స్థానాల్లోనే కాదు దాదాపు 500 స్థానాల్లో ఈ బ్రాంచీలు ఏర్పాటు కావాలని ఆ దేవుడిని మనసారా కోరుకుంటున్నాను.మీ తాటికొండ బుగ్గ రాముడు 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టిడిపి ఇన్చార్జ్.

## ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసులకు ఏబీసీడీ అవార్డులు

**డిసెంబర్ 20 ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖలో నేర పరిశోధన విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు 2025 సంవత్సరానికి గాను 'అవార్డ్ ఫర్ బెస్ట్ ఇన్ క్రైమ్ డిటెక్షన్' (ఏబీసీడీ) పురస్కారాలను ప్రదానం చేశారు. పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా విజేతలకు అవార్డులతో పాటు నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ ఏడాది మూడు త్రైమాసికాలకు సంబంధించి నేర పరిశోధనలో ఉపయోగించిన సాంకేతిక పద్ధతులు, వినూత్న విధానాలపై సీఐడీ డీజీపీ రవిశంకర్ అయ్యన్నార్ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా మొదటి త్రైమాసికంలో 4, రెండో త్రైమాసికంలో 4, మూడో త్రైమాసికంలో 5 చొప్పున మొత్తం 13 కేసులను అత్యుత్తమమైనవిగా ఎంపిక చేశారు. ఈ కేసులను ఛేదించడంలో విశేష ప్రతిభ చూపిన అధికారులను ఏబీసీడీ అవార్డులకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ.. పోలీసు సిబ్బంది తమ వృత్తి నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని సూచించారు. నేర పరిశోధనలో ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మిగతా సిబ్బందికి కూడా స్ఫూర్తినిచ్చినట్లు అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు

## ఏసుక్రీస్తు విలువలను ముందుకు తీసుకుపోవాలి.

### ఘనంగా "క్రిస్మస్ హై-టీ " కార్యక్రమం :జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా















**.ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 20:** ఆరాధ్యుడు, దయామయుడు, కరుణామయుడు, ఏసుక్రీస్తు అని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శనివారం సాయంత్రం నంద్యాల పట్టణంలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు రాష్ట్ర ప్రభుత్వం తరఫున మైనార్టీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో క్రిస్మస్-2025 హైటి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ..సుమారు రెండువేల ఏళ్ల క్రితం రోమ్ సామ్రాజ్యంలో జన్మించిన ఏసుక్రీస్తు ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమందికి ఆరాధ్యుడు, దయామయుడు, కరుణామయుడుగా క్రైస్తవులతో ఆరాధనలు అందుకుంటున్నారన్నారు. క్రిస్మస్ పండుగ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు డిసెంబర్ 24, 25వ తేదీలలో అత్యంత ఘనంగా జరుపుకుంటారన్నారు. ప్రభుత్వం క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రభుత్వం తరఫున సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. క్రీస్తు విలువలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని క్రిస్మస్ అంటే శాంతికి చిహ్నం రాష్ట్ర ప్రజలందరూ శాంతియుతంగా, సుఖ సంతోషాలతో క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని కోరుకుంటున్నానన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ...కరుణ,దయ, దాతృత్వం కలిగిన ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి దారి చూపుతాయన్నారు. యేసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగ రోజును ప్రజలంతా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. క్రిస్మస్ హైటీ కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, కేక్ కట్ చేసి క్యాండిల్ వెలిగించి క్రైస్తవ సోదరులందరికీ రాష్ట్ర ప్రభుత్వం తరఫున క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్, మెప్మా పీడీ, పాస్టర్లు, క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి వాతావరణ కాలుష్యాన్ని నివారించాలి.

**డోన్ ఆర్డిఓ కె పి. నరసింహులు.డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్.సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**

**ఆంధ్ర ప్రగతి డోన్ డిసెంబర్ 20:**
డిసెంబర్ 20వ తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించే 'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్' కార్యక్రమం ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే ప్రత్యేక పరిశుభ్రతా కార్యక్రమం, దీని లక్ష్యం రాష్ట్రంలో పరిశుభ్రతను పెంపొందించడం. దీనిలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలు శుభ్రం చేయడం, మొక్కలు నాటడం, వ్యర్థాల నిర్వహణపై అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమానికి ప్రతి నెలా ఒక కొత్త థీమ్‌తో నిర్వహించబడతాయి. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర లో భాగంగా డిశంబర్ నెల " ఆపర్చునిటీ ఇన్ ఎన్విరాన్మెంట్ " సందర్భంగా ప్రజలకు అవగాహణ కల్పించి మున్సిపల్ ఆఫీసు నుండి పాతబస్టాండ్ వరకు ర్యాలి చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డోన్ ఆర్డిఓ కె పి. నరసింహులు పాల్గొన్నారు. పాతబస్టాండ్ లో మానవహారం నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ ఆపర్చునిటీ ఇన్ ఎన్విరాన్మెంట్ థీమ్ యొక్క ప్రతిజ్ఞ చేశారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత థీమ్ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన "స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛదివాస్" పై అవగాహణ కల్పించారు. పట్టణంలోని పాతబస్టాండ్ లో డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో డోన్ ఆర్డిఓ కె పి. నరసింహులు, డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, ,సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సమాజ పరిసరాల పరిశుభ్రత వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలకు తెలిపారు.




అపరిశుభ్రత వల్ల వాయు కాలుష్యం మరియు గుండె,రక్త ప్రసరణ వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతుంది. గాలిలోని సూక్ష్మ కణాలు రక్తప్రవాహంలోకి ప్రవేశించి ఇన్ఫ్లమేషన్‌కు కారణమవుతాయి. దీనివల్ల గుండెపోటు మరియు స్ట్రోక్ వంటి ప్రమాదాలు పెరుగుతాయి. అలాగే పట్టణంలో పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహణ కల్పిస్తూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతతో పాటు, మన ఇంటి చుట్టూ పరిసరాల పరిశుభ్రత స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొదలుపెట్టాలని వారు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజలందరు ఆరోగ్యం,కాలుష్యం పై అవగాహణ కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా దోమకాటు నుంచి వచ్చేవిష జ్వరాల నుంచి కాపాడుకోవచ్చని తెలియజేశారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గాలిలో ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలి. వాతావరణ కాలుష్యానికి హానికరమైన ప్లాస్టిక్ నిరోధించాలి. ప్లాస్టిక్ ని వాడకుండా మన ఆరోగ్యాలు మనమే కాపాడుకోవాలి. విరివిగా మొక్కలు నాటి మహావృక్షాలుగా తయారు చేసి వాతావరణ కాలుష్యాన్ని నివారించి ఓజోన్ పరిరక్షణ - ఓజోన్ పొరను రక్షించుకోవాలని తెలిపారు.నీటిని వృధా చేయకుండ జలసంక్షోభాన్నిఅరికట్టాలని డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ ,సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సచివాలయ సెక్రెటరిలు, హెల్త్ సెక్రటరీలో సిబ్బంది మరియు స్వయం సహాయక బృందాల సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ శుభాకాంక్షల పేరుతో సైబర్ మోసాలు

**- ప్రజలు అప్రమత్తంగా ఉండండి.- సోషల్ మీడియాలో వచ్చే అనుమానిత లింక్ క్లిక్ చేయవద్దు.**

**- మోసానికి గురైతే 1930కు కాల్ చేయాలి. -మీ జాగ్రత్తే మీ భద్రత.ఉసూచనలిచ్చిన డిఎస్పీ ప్రమోద్ , సీఐ దస్తగిరి , ఎస్సై పీరయ్య**

**ఆంధ్ర ప్రగతి ఆళ్ళగడ్డ డిసెంబర్ 20:**
క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో సోషల్ మీడియాలో విస్తృతంగా వ్యాపిస్తున్న అనుమానిత లింకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆళ్ళగడ్డ డీఎస్పీ కొలికపూడి ప్రమోద్ , శిరివెళ్ళ సీఐ దస్తగిరి బాబు మరియు ఎస్సై చిన్న పీరయ్య లు హెచ్చరించారు. ఇటీవల కాలంలో సైబర్ మోసగాళ్లు కొత్త కొత్త పద్ధతులను అవలంబిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా పండుగలు , పర్వదినాల సందర్భంలో శుభాకాంక్షల రూపంలో వచ్చే లింకులు నకిలీవి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని స్పష్టం చేశారు.వాట్సాప్ , ఫేస్‌బుక్ , టెలిగ్రామ్ , ఎస్ఎంఎస్‌ల ద్వారా క్రిస్మస్ శుభాకాంక్షలు మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు , మొదలైన వాటితో వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు.అటువంటి అనుమానిత లింకులను ఓపెన్ చేసిన వెంటనే మొబైల్ లేదా కంప్యూటర్‌లో మాల్వేర్ ఇన్‌స్టాల్ అయ్యే ప్రమాదం




ఉందని , తద్వారా బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన రహస్య సమాచారం దొంగిలించబడే అవకాశముందని హెచ్చరించారు.ఫలితంగా బ్యాంక్ అకౌంట్లలోని డబ్బంతా మాయం అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు.సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానంతో పాటు జాగ్రత్త కూడా పాటించాల్సిన అవసరం ఉందని పోలీసులు పేర్కొన్నారు. తెలియని నంబర్ల నుంచి వచ్చే లింకులు, ఆకర్షణీయమైన ఆఫర్లు, బహుమతులు , లాటరీ గెలిచినట్టు వచ్చే సందేశాలను నమ్మవద్దని సూచించారు. అలాగే ఓటీపీ , బ్యాంక్ వివరాలు , ఆధార్ , పాన్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు. ప్రజలందరూ సైబర్ భద్రతపై అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు. ఏదైనా అనుమానాస్పద సందేశం లేదా మోసానికి గురైనట్లయితే ఆలస్యం చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయడానికి జాతీయ స్థాయి హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలని లేదా **www.cybercrime.gov.in** వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. మీ జాగ్రత్తే మీ భద్రత అంటూ , సైబర్ మోసాలకు దూరంగా ఉండడం ద్వారా మాత్రమే నష్టాలను నివారించవచ్చని పోలీసులు మరోసారి గుర్తు చేశారు.

# జిల్లాస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించిన బిసి రాజారెడ్డి

**- కీ.శే. బిసి బాల తిమ్మారెడ్డి గారి జ్ఞాపకార్థం ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు**

**- బిసి రాజారెడ్డి ఆధ్వర్యంలో రూ. లక్ష సొంత నిధులతో షటిల్ టోర్నమెంట్ నిర్వహణ.**






**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె డిసెంబర్ 20:**
బనగానపల్లె పట్టణం పెండేకంటి వెంకటసుబ్బయ్య ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి శనివారం ప్రారంభించారు. కీ.శే. బిసి బాల తిమ్మారెడ్డి గారి జ్ఞాపకార్థం ఆయన సోదరుడు బిసి రాజారెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను మూడు రోజులపాటు నిర్వహించనున్నారు. ఈ మేరకు బిసి రాజారెడ్డి పోటీలను ప్రారంభించి కొద్దిసేపు షటిల్ ఆడారు. బనగానపల్లె పట్టణంలో జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. మా సోదరుడు బిసి బాల తిమ్మారెడ్డి గారికి షటిల్ బ్యాడ్మింటన్ ఆట ఎంతో ఇష్టమని గుర్తు చేసుకున్నారు. ప్రపంచ స్థాయిలో షటిల్ క్రీడకు గుర్తింపు ఉందన్నారు. క్రీడల వల్ల మానసిక ఒత్తిడి జయించడంతోపాటు శారీరకంగా దృఢత్వం లభిస్తుంది అన్నారు. ఆరోగ్యపరంగా ఎన్నో లాభాలు కూడా ఉన్నాయన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి 85 టీంలు పోటీలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. ఇలాంటి పోటీల వల్ల క్రీడాకారుల మధ్య స్నేహ పూర్వక వాతావరణం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అల్తాఫ్ హుస్సేన్, భానుముక్కల సొసైటీ చైర్మన్ కలాం, కృష్ణారెడ్డి బొబ్బల మద్దిలేటి రెడ్డి, మోయిన్ శంకరయ్య డాక్టర్ పిచ్చయ్య, సుబ్రహ్మణ్యం నెహ్రూ స్కూల్ డైరెక్టర్ రవితేజ రెడ్డి, మధు, ఇస్మాయిల్ ఖాన్, మోహన్ రెడ్డి మక్బూల్, పుల్లయ్య, బండి హర్షవర్ధన్ రెడ్డి, డాక్టర్ బ్రహ్మానందరెడ్డి, సతీష్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా సిబ్బందిపై దాడికి ప్రతీకారం

## ఇస్లామిక్ టెర్రరిస్టులపై అమెరికాదాడి



న్యూయార్క్,**డిసెంబర్ 20 ఆంధ్ర ప్రగతి** సిరియాలోని ఇస్లామిక్ స్టేట్ స్థావరాలను అమెరికా టార్గెట్ చేసింది. ఆ స్థావరాలపై అమెరికా సైన్యం వైమానిక దాడలు చేసింది. ఇటీవల అమెరికా సిబ్బందిపై సిరియా దాడి చేసిన నేపథ్యంలో ప్రతీకార దాడులకు పాల్పడినట్లు ఓ అధికారి తెలిపారు. అనుమానిత ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు సిరియాలో ఉన్న అమెరికా సైనిక సిబ్బందిపై దాడి చేశారని, దానికి ప్రతీకారం తీర్చుకుంటామని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల వెల్లడించారు. ఐఎస్ఐఎస్ ఫైటర్లు, ఇన్‌ఫ్రాస్టక్చర్, ఆయుధ కేంద్రాలను టార్గెట్ చేసినట్లు అమెరికా డిఫెన్స్ మంత్రి పీట్ హెగ్‌సేత్ తెలిపారు. ఆపరేషన్ హాక్ఐలో భాగంగా ఆ దాడి జరిగినట్లు ఆయన చెప్పారు. ఇదేమీ యుద్ధం కాదు అని, ఇది కేవలం ప్రతీకారం మాత్రమే అని ఆయన అన్నారు. మా శత్రువులను వేటాడామని, వాళ్లను చంపేశామని అన్నారు. ఈ దాడుల ప్రక్రియ కొనసాగుతుందన్నారు. సెంట్రల్ సిరియాలో ఉన్న ఇస్లామిక్ స్టేట్‌కు చెందిన అనేక టార్గెట్లను ధ్వంసం చేసినట్లు ఇద్దరు అమెరికా అధికారులు పేర్కొన్నారు. సెంట్రల్ సిరియాలోని పల్మైరాలోఉన్న దళాలపై జరిపిన దాడుల్లో ఇద్దరు అమెరికా సైనికులు, ఓ ఇంటర్‌ప్రిటర్ మరణించారు. అమెరికా దళాలకు చెందిన సుమారు వెయ్యి మంది సైనికులు ఇంకా సిరియాలోనే ఉన్నారు.

---------

# తిరుమలలో అధ్యయనోత్సవాలు




తిరుమల,**డిసెంబర్ 20 ఆంధ్ర ప్రగతి** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో 25 రోజుల పాటు అధ్యయనోత్సవాలు జరుగనున్నాయి. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు రంగనాయకుల మండపంలో అధ్యయనోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందు నుండి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా స్వామివారి ప్రాశస్త్యంపై 12 మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను శ్రీవైష్ణవ జియ్యంగార్లు గోష్ఠిగానం చేస్తారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఇతర అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధప్రదేశ్‌లో ప్రజలు భాగం కావాలి

## స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి డోలా



ఒంగోలు,**డిసెంబర్ 20ఆంధ్ర ప్రగతి** ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధప్రదేశ్‌లో ప్రజలంతా భాగస్వాములు కావాలని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సూచించారు. శనివారం పొన్నలూరులో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ పి. రాజబాబు పాల్గొన్నారు. గ్రామంలో రూ.65 లక్షల విలువైన రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి డీబీవీ స్వామి మాట్లాడారు. ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, ఆర్థికంగా అభివృద్ధి చెందిన రాష్టాన్ని నిర్మించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని వ్యాఖ్యానించారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించేందుకు ఏపీ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ముస్తాబు కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ముస్తాబు కార్యక్రమాన్ని అనకాపల్లి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలలో సీఎం చంద్రబాబు లాంఛనంగా ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పుకొచ్చారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు.

# ఏనుగుల గుంపును ఢీకొన్న రాజధాని

## పట్టాలు తప్పిన 5 బోగీలు.. ప్రయాణికులు సురక్షితం



గౌహతి,**డిసెంబర్ 20 ఆంధ్ర ప్రగతి** :అస్సాంలో శనివారం తెల్లవారు జామున రైలు ప్రమాదం చోటు చేసుకుంది. సైరాంగ్ నుంచి ఢిల్లీ నుంచి బయల్దేరిన రాజధాని ఎక్స్‌ప్రెస్ ఏనుగుల గుంపును ఢీ కొట్టింది. ఈ ఘటనలో 8 ఏనుగులు మృతిచెందగా.. మరోకటి తీవ్రంగా గాయపడింది. ప్రమాదం ధాటికి రైలులోని 5 బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ఘటనలో ప్రయాణికులెవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని నార్త్‌ఈస్ట్ ఫ్రంటియర్ రైల్వే తెలిపింది. రైల్వే, అటవీశాఖ అధికారులు ఘటనాస్థలానికి సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదం కారణంగా ఈ మార్గంలోని రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. పలు రైళ్లను దారి మళ్లించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై రైల్వే అధికారులు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# శుభ్‌మన్ గిల్, జితేష్ శర్మలకు నిరాశ



**ఇషాన్ కిషన్, రింకూ సింగ్‌ల రీఎంట్రీ**

**న్యూజిలాండ్ తో టి20 సిరీస్‌కు జట్టు ఎంపిక..**

**జనవరి 21న ఐదు టీ20ల సిరీస్ ప్రారంభం**

**2026 టీ20 వరల్డ్ కప్ కూ ఇదే జట్టు**

వచ్చే నెలలో న్యూజిలాండ్‌తో ఆడబోయే 5 టీ20ల సిరీస్‌కు భారత జట్టును ప్రకటించింది. ఈ జట్టులో వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు చోటు దక్కలేదు. అయితే వికెట్ కీపర్ ఇషాన్ కిషన్, బ్యాటర్ రింకూ సింగ్‌లకు అవకాశం వరించింది. అలాగే, జితేష్ శర్మకు సైతం ఈ సిరీస్‌లో చోటు దక్కలేదు. గిల్, జితేష్ స్థానంలో రింకూ సింగ్, ఇషాన్ కిషన్ చోటు దక్కించుకున్నారు.. భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య ఐదు టీ20ల సిరీస్ జనవరి 21 న ప్రారంభం కానుంది. జనవరి 31తో చివరి టీ20 జరుగుతుంది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌కు ఎంపికైన జట్టు 2026 టీ20 వరల్డ్ కప్ ఆడుతుందని బీసీసీఐ స్పష్టం చేసింది. జితేష్ శర్మ, శుభ్‌మన్ గిల్‌ను టీ20 వరల్డ్ కప్ జట్టు నుంచి తొలగించారు. వారికి బీసీసీఐ అవకాశం ఇవ్వలేదు. 2026 టీ20 వరల్డ్ కప్, న్యూజిలాండ్‌తో టీ20ల సిరీస్‌కు నలుగురు బ్యాట్స్‌మెన్, ఇద్దరు వికెట్ కీపర్లు, ఇద్దరు స్పిన్ ఆల్ రౌండర్లు, ఇద్దరు పేస్ బౌలర్ ఆల్ రౌండర్లు, ముగ్గురు పేస్ బౌలర్లు, ఇద్దరు స్పిన్నర్లను బీసీసీఐ ఎంపిక చేసింది. 2026 టీ20 ప్రపంచ కప్ మ్యాచ్‌లకు భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇస్తున్నాయి. పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆల్ రౌండర్లు, స్పెషలిస్ట్ బ్యాటర్లు, వికెట్ కీపర్ బ్యాటర్లు, స్పిన్నర్లు, పేసర్లు కలిపి మొత్తం 15 మంది ఆటగాళ్లను ఎంపిక చేసింది. న్యూజిలాండ్ టీ20 సిరీస్‌తో పాటు టీ20 వరల్డ్ కప్ జట్టులో ఇషాన్ కిషన్ చోటు దక్కించుకున్నాడు. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఇషాన్ కిషన్ జారండ్‌ను ఛాంపియన్‌గా నిలిపాడు. కిషన్ 500కు పైగా పరుగులు చేశాడు. జితేష్ శర్మ స్థానంలో ఇషాన్ కిషన్ జట్టులో స్థానం దక్కించుకున్నాడు. అలాగే, రింకూ సింగ్ కూడా జట్టులోకి రాబోతున్నాడు. రింకూ దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌లో భారత జట్టులో లేదు. ఫామ్ లేమితో సతమతం అవుతున్న స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌ను కివీస్‌తో భారత టీ20 జట్టు నుంచి, టీ20 వరల్డ్ కప్ జట్టులో ఎంపిక చేయలేదు. కాగా సొంతగడ్డపై టీ20 ప్రపంచకప్ 2026 జరగనుండటంతో రిజర్వ్ ప్లేయర్లను ప్రకటించలేదని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా తెలిపాడు. గాయపడ్డ ఆటగాళ్ల స్థానంలో కొత్త ప్లేయర్లను ఎంపిక చేయడం ఇబ్బంది కాదనే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో బరిలోకి దిగే భారత జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో బోర్డ్ సెక్రటరీ దేవజిత్ సైకియా అధ్యక్షతన జరిగిన టీమ్ సెలెక్షన్ సమావేశంలో చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో పాటు టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, సెలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం 15 మంది సభ్యులతో కూడిన భారత టీ20 ప్రపంచకప్ జట్టు వివరాలను చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వెల్లడించాడు.మెగా టోర్నీలకు జట్టు ప్రకటించినప్పుడు రిజర్వ్ ప్లేయర్లను కూడా ప్రకటిస్తారు. గాయాలతో జట్టుకు దూరమైన ఆటగాళ్ల స్థానంలో వారిని జట్టులోకి తీసుకుంటారు. అయితే టీ20 ప్రపంచకప్ 2026 టీమ్‌కు రిజర్వ్ ప్లేయర్లను ప్రకటించలేదు. ఈ విషయంపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. దేవజిత్ సైకియా వివరణ ఇచ్చాడు. 'ఈ టోర్నీ మన దేశంలోనే జరుగుతోంది కాబట్టి ఎవరైనా ఆటగాళ్లకు బదులుగా ఇతరులను ఎంపిక చేయడంలో మాకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. అందుకే ఈ జట్టు కోసం ప్రత్యేకంగా రిజర్వ్ ఆటగాళ్లను ప్రకటించలేదు.'అని దేవజిత్ సైకియా చెప్పుకొచ్చాడు. న్యూజిలాండ్‌తో 5 టీ20ల సిరీస్‌కు



భారత జట్టు(టీ20 ప్రపంచకప్ జట్టు): సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), రింకూ సింగ్, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, వాషింగ్టన్ సుందర్, అర్షదీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా. ఇండియా, న్యూజిలాండ్ టీ20 సిరీస్ 2026 షెడ్యూల్ జనవరి 21 – 1వ టీ20: జామ్తా (రాత్రి 7 గంటలకు) జనవరి 23 – 2వ టీ20: రాయ్‌పూర్ (రాత్రి 7 గంటలకు%) %జనవరి 25 – 3వ టీ20: గౌహతి (రాత్రి 7 గంటలకు) జనవరి 28 – 4వ టీ20: విశాఖపట్నం (రాత్రి 7 గంటలకు) జనవరి 31 %–% 5వ టీ20: తిరువనంతపురం (రాత్రి 7 గంటలకు)

## అక్షర్ పటేల్‌కు ఊహించని ప్రమోషన్



వచ్చే ఏడాది జరగనున్న ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 కోసం ఎదురుచూస్తున్న కోట్లాది మంది భారత క్రికెట్ అభిమానుల నిరీక్షణకు తెరపడింది. ఫిబ్రవరి–మార్చి నెలల్లో భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 కోసం టీమిండియాను నేడు అధికారికంగా ప్రకటించారు. ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో కూడిన సెలక్షన్ కమిటీ సుదీర్ఘ చర్చల అనంతరం 15 మంది సభ్యుల తుది జట్టును ఖరారు చేసింది. నిన్న అహ్మదాబాద్‌లో సౌతాఫ్రికాతో మ్యాచ్ ముగించుకుని సూర్యకుమార్ యాదవ్ ఆలస్యంగా రావడంతో ప్రెస్ కాన్ఫరెన్స్ కొంచెం ఆలస్యంగా ప్రారంభమైంది.2024 ప్రపంచకప్ గెలిచిన జట్టుతో పోలిస్తే ఈసారి టీమిండియాలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాల రిటైర్మెంట్ తర్వాత.. దాదాపు ఏడు కొత్త ముఖాలు ఈ మెగా టోర్నీలో కనిపించబోతున్నాయి. యువ ఆటగాళ్లపై నమ్మకంతో పాటు అనుభవజ్ఞుడైన అక్షర్ పటేల్‌కు వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించడం విశేషం. ప్రపంచకప్‌తో పాటు వచ్చే నెలలో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌కు కూడా ఇవే జట్లను ఎంపిక చేశారు. ఈ ఎంపికలో యశస్వి జైస్వాల్, రింకూ సింగ్‌ల విషయంలో తీవ్ర చర్చ జరగగా, రింకూను ప్రధాన జట్టులోకి తీసుకుని జైస్వాల్‌ను రిజర్వ్ ప్లేయర్‌గా ఉంచారు. అలాగే ఐపీఎల్‌లో మెరిసిన నితీష్ కుమార్ రెడ్డి, రియాన్ పరాగ్‌లను కూడా బ్యాకప్ ఆటగాళ్లుగా ఎంపిక చేశారు. హెూమ్ గ్రౌండ్‌లో మ్యాచ్‌లు జరగనుండటంతో స్పిన్ విభాగానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్‌లను సెలెక్టర్లు జట్టులోకి ఆహ్వానించారు.

## రొమాంటిక్ సైడ్‌తోనూ పాండ్యా దుమ్మురేపాడు

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం సాక్షిగా టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా అటు బ్యాటింగ్‌తోనూ, ఇటు తన రొమాంటిక్ సైడ్‌తోనూ దుమ్ములేపాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన ఐదో టీ20లో హార్దిక్ కేవలం 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాది, భారత్ తరఫున రెండో వేగవంతమైన హాఫ్ సెంచరీ చేసిన ప్లేయర్‌గా రికార్డు సృష్టించాడు. భారత్ ఈ మ్యాచ్‌లో 30 పరుగులతో గెలవడమే కాకుండా, సిరీస్‌ను 3–1తో కైవసం చేసుకుంది. అయితే, స్టేడియంలో హార్దిక్ బ్యాటింగ్ కంటే అతను తన ప్రేయసికి ఇచ్చిన ముద్దులే ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. హార్దిక్ తన రికార్డు హాఫ్ సెంచరీ పూర్తి చేసిన వెంటనే, గ్యాలరీలో కూర్చుని తనను ఉత్సాహపరుస్తున్న ప్రేయసి మహీకా శర్మ వైపు చూస్తూ ముద్దుల వర్షం కురిపించాడు. తన ప్రియుడి మెరుపు ఇన్నింగ్స్‌ను చూసి మురిసిపోయిన మహీకా, ఎంతో ఆనందంతో రియాక్ట్ అయ్యింది. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఆసియా కప్ 2025లో గాయపడిన తర్వాత హార్దిక్‌కు ఇదే మొదటి అంతర్జాతీయ సిరీస్. రీ–ఎంట్రీలోనే 186 స్ట్రైక్ రేట్‌తో పరుగులు రాబట్టడమే కాకుండా, మూడు వికెట్లు కూడా పడగొట్టి తన ఫామ్‌ను నిరూపించుకున్నాడు.మ్యాచ్ అనంతరం హార్దిక్ మాట్లాడుతూ ఒక ఆసక్తికరమైన విషయం చెప్పాడు. తను రెండో వేగవంతమైన హాఫ్ సెంచరీ చేశానన్న విషయం తనకు డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్ళే వరకు తెలియదట. "నేను అవుట్ అయి వెనక్కి వెళ్ళినప్పుడు మా సోషల్ మీడియా టీమ్ ఈ విషయం చెప్పింది. నా మొదటి రియాక్షన్ ఏంటంటే.. ఛా, ఫస్ట్ ప్లేస్ మిస్ అయ్యానా! అని. కానీ యువరాజ్ పాజీ (12 బంతుల్లో 50) రికార్డు ఇంకా పదిలంగా ఉన్నందుకు సంతోషంగా ఉంది" అని సరదాగా వ్యాఖ్యానించాడు. వచ్చే ఏడాది (2026) ఫిబ్రవరిలో జరగబోయే టీ20 వరల్డ్ కప్‌కు ముందు హార్దిక్ ఇలాంటి భీభత్సమైన ఫామ్‌లోకి రావడం టీమిండియాకు కొండంత బలాన్నిస్తోంది. డిఫెండింగ్ ఛాంపియన్ హెూదాలో భారత్ తన మొదటి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న అమెరికాతో ఆడనుంది. ఆటలోనూ, ప్రేమలోనూ హార్దిక్ చూపిస్తున్న ఈ జోరు చూస్తుంటే వరల్డ్ కప్‌లో ప్రత్యర్థులకు చుక్కలు కనిపించడం ఖాయమని ఫ్యాన్స్ సంబరపడుతున్నారు.



## మిడిలార్డర్ బలాన్ని పెంచేందుకే గిల్‌ను తప్పించాం



**• టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్**

మిడిలార్డర్ బలాన్ని పెంచేందుకే శుభ్‌మన్ గిల్‌ను పక్కన పెట్టాల్సి వచ్చిందని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. టాపార్డర్ వికెట్ కీపర్ ఇషాన్ కిషన్‌తో పాటు రింకూ సింగ్ కోసం గిల్‌ను తప్పించాల్సి వచ్చిందని వివరణ ఇచ్చాడు. శుభ్‌మన్ గిల్ పేలవ ఫామ్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోలేదని, అతని క్లాస్ బ్యాటింగ్‌పై తమకు ఎలాంటి సందేహం లేదని స్పష్టం చేశాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో బరిలోకి దిగే భారత జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో బోర్డ్ సెక్రటరీ దేవజిత్ సైకియా అధ్యక్షతన జరిగిన టీమ్ సెలెక్షన్ సమావేశంలో చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో పాటు టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, సెలెక్టర్లు పాల్గొన్నారు. ఇషాన్ కిషన్, రింకూ సింగ్ కోసం ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. 'శుభ్‌మన్ గిల్ ఫామ్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోలేదు. టీమ్ కాంబినేషన్ కోసమే అతన్ని పక్కనపెట్టాల్సి వచ్చింది. టాపార్డర్‌లో మాకు ఒక వికెట్ కీపర్ కావాల్సి వచ్చింది. అంతే తప్పా శుభ్‌మన్ గిల్ ఫామ్ గురించి కాదు. అతని క్వాలిటీ మీద మాకు ఎలాంటి సందేహాలు లేవు.అతను ఒక అద్భుతమైన ఆటగాడు. మాకు రింకూ సింగ్ అవసరం ఏర్పడింది. అలాగే వాషింగ్టన్ సుందర్‌ను కొనసాగించాలనుకున్నాం. అందుకే రకరకాల కాంబినేషన్లకు అనుగుణంగా ఉండటానికి మేం ఫ్లెక్సిబిలిటీని కోరుకున్నాం. ఆ కారణంతోనే ఈ జట్టును ఎంచుకున్నాం. గిల్ క్లాస్ విషయంలో మాకు ఎలాంటి ప్రశ్నలు, సందేహాలు లేవు'అని సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు.

తన పేలవ ఫామ్‌పై స్పందించిన సూర్యకుమార్ యాదవ్.. త్వరలోనే మునపటి సూర్యను చూస్తారని విశ్వాసం వ్యక్తం చేశాడు. 'ఈ గడ్డు కాలం చాలా కాలంగా కొనసాగుతోంది. ఆటగాళ్లందరూ తమ కెరీర్‌లో ఏదో ఒక సమయంలో ఇలాంటి దశను అనుభవిస్తారు. ఈ కఠిన పరిస్థితులను ఎలా అధిగమించాలో నాకు తెలుసు. లోపాలను సరిదిద్దుకోవడానికి నాకు సమయం ఉంది. త్వరలోనే మీరు కచ్చితంగా బ్యాటర్ సూర్యను మళ్లీ చూస్తారు.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.

## గౌతమ్ జట్టు మేనేజర్‌గా వ్యవహరించాలి

**భారత్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్ దేవ్**



టీమ్‌ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఇటీవల కాలంలో అనేక విమర్శలకు గురవుతున్నాడు. ఏడాది కాలంలోనే స్వదేశంలో వరుసగా జరిగిన రెండు టెస్టు సిరీస్‌లు క్లీన్ స్వీప్ అవ్వడంతో ట్రోల్స్ ఎక్కువయ్యాయి. జట్టులో గంభీర్ ఫేవరెటిజం చూపిస్తున్నాడన్న ప్రచారమూ జరుగుతోంది. ఈ క్రమంలో భారత్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ తాజాగా గంభీర్‌పై కీలక వ్యాఖ్యలు చేశాడు. గంభీర్ కోచ్ కాదని, అతడు భారత జట్టు మేనేజర్ అని అన్నాడు. రీసెంట్‌గా కోల్‌కతాలో జరిగిన 'ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ శతాబ్ది ఉత్సవాలు' కార్యక్రమంలో కపిల్ దేవ్ పాల్గొన్నాడు. ఈ ఈవెంట్‌లోనే కపిల్ ఈ వ్యాఖ్యలు చేశాడు. మోడ్రన్ క్రికెట్‌లో, ప్లేయర్లను మేనేజ్ చేయడమే హెడ్ కోచ్ పాత్ర అని, అంతేకానీ నేరుగా వాళ్లను కోచింగ్ చేయడం కాదని కపిల్ అన్నాడు. 'ఈ రోజుల్లో కోచ్ అనే పదం కామన్ అయిపోయింది.

# వెన్నులో వణుకు పుట్టించేలా ఈషా

## 25న వస్తోన్న థ్రిల్లర్

త్రిగుణ్, హెబ్బాపటేల్ కీలక పాత్రల్లో రానున్న హారర్ థ్రిల్లర్ 'ఈషా'. శ్రీనివాస్ మన్నె దర్శకుడు. ఆ హారర్ థ్రిల్లర్ డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో విడుదలకు మందు ఆసక్తికరమైన వీడియోను టీమ్ పంచుకుంది. ఆత్మ అంటే అదేనేమో అంటూ హీరోయిన్ చెప్పే డైలాగు భయపెట్టేలా ఉంది. ఇటీవల 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' వంటి వరుస కల్ట్ హిట్స్ అందించిన సక్సెస్‌ఫుల్ జోడీ బన్నీ వాస్, వంశీ నందిపాటి. కలిసి ఇప్పుడు ప్రేక్షకులకు ఒక క్రేజీ హారర్ అనుభూతిని పంచడానికి సిద్ధమయ్యారు. వీరి సరికొత్త హారర్ థ్రిల్లర్ 'ఈషా' డిసెంబర్ 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ చిత్రం గురించి మేకర్స్ తాజాగా 'వార్నింగ్ వీడియో' పేరిట ఒక ఆసక్తికరమైన వీడియోను విడుదల చేశారు. సాధారణంగా హారర్ సినిమాలకు ట్రైలర్లు రావడం సహజం, కానీ ఇలా ప్రత్యేకంగా హెచ్చరిక వీడియో రావడం హారర్ జానర్‌లోనే ఇదే తొలిసారి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఆత్మలు, దెయ్యాలు లేవని బలంగా నమ్మే కొందరు స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలోని మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎండగట్టాలని వారు భావిస్తారు. ఈ క్రమంలో వారికి పృథ్వీరాజ్ (బబ్లూ) నుంచి ఒక సవాలు ఎదురవుతుంది. 'ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే..?' అంటూ ఆయన




విసిరే ఛాలెంజ్‌తో ఈ స్నేహితుల బృందం ఒక చీకటి ప్రపంచంలోకి అడుగుపెడుతుంది. మనుషుల్లాగే కొన్ని స్థలాలు కూడా పుట్టుకతోనే శాపగ్రస్తమై ఉంటాయి.. కాలక్రమేణా అవి ఆత్మలకు నిలయాలుగా మారుతాయని దర్శకుడు శ్రీనివాస్ మన్నె ఇచ్చిన వార్నింగ్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది. ట్రైలర్ మరియు ఈ వార్నింగ్ వీడియోలో కనిపించిన విజువల్స్ భయానకంగా ఉన్నాయి. ముఖ్యంగా పాడుబడిన బంగ్లా, క్షుద్ర పూజల సెటప్, బ్లూ అండ్ డార్క్ థీమ్ విజువల్స్ వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి.సంతోష్ లైటింగ్, ధృవన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాలోని భయాన్ని రెట్టింపు చేస్తున్నాయి. ఈ చిత్రంలో ఉండే సడన్ ట్విస్ట్‌లు చూసి భయపడే అవకాశం ఉన్నందున, గుండె బలహీనంగా ఉన్నవారు ఈ సినిమా చూడకూడదని చిత్ర బృందం స్పష్టం చేసింది. ఇందులో త్రిగుణ్, అఖిల్ రాజ్ హీరోలుగా నటించగా, హెబ్బా పటేల్ హీరోయిన్‌గా నటించింది. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. డిసెంబర్ 25న విడుదల కానున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రకంపనలు సృష్టిస్తుందో చూడాలి.

# మళయాల దర్శకుడు, నటుడు శ్రీనివాసన్ కన్నుమూత



మలయాళ చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ సీనియర్ నటుడు, దర్శకుడు, స్క్రీన్ ప్లే రచయిత శ్రీనివాసన్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. నటుడిగా, దర్శకుడిగా, కథా రచయితగా ఐదు దశాబ్దాల పాటు కేరళ చిత్ర పరిశ్రమకు ఆయన సేవలు అందించాడు. 'వడక్కునోక్కియంత్రం', 'చింతవిశిష్టాయ శ్యామల' వంటి చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించడమే కాకుండా రాష్ట్ర, జాతీయ అవార్డులను కూడా అందుకున్నారు. శ్రీనివాసన్ ఇద్దరు కుమారులు వినీత్ శ్రీనివాసన్, ధ్యాన్ శ్రీనివాసన్ కూడా మలయాళ చిత్ర పరిశ్రమలో నటులుగా, దర్శకులుగా రాణిస్తున్నారు. శ్రీనివాసన్ మృతి పట్ల కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, నటులు మోహన్ లాల్, మమ్ముట్టి సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# సామాజిక సందేశంతో వస్తోన్న దండోరా

గ్రామీణ నేపథ్యంలో సాగే సందేశాత్మక చిత్రాలకు తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడతారన్న విషయం తెలిసిందే. తాజాగా అదే కోవలో తెలంగాణ సంస్కృతి, సామాజిక అంశాల కలబోతగా వస్తున్న చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నైజాం ఏరియాలో విడుదల చేస్తుండటం సినిమాపై మరింత అంచనాలను పెంచింది. విదేశాల్లో కూడా ఈ సినిమా భారీ ఎత్తున విడుదల కానుంది. సుమారు 200కు పైగా థియేటర్లలో ప్రదర్శితం కాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి, ఈ నెల 23నే అక్కడ ప్రీమియర్స్ పడనున్నాయి. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా వారం కూడా లేకపోవడంతో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.గ్రామాల్లో ఇంకా కులం అడ్డుగోడలు తొలగిపోలేదని ఈ ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది. ప్రారంభంలోనే ఊరి బయట శవాన్ని మోసుకెళ్తున్న దృశ్యాలు, 'మన చావు పుట్టుకలన్నీ ఈ ఊరి బయట రాసింద్రా ఆ దేవుడు..' అనే డైలాగ్ ఈ సినిమాలో ఉన్న సామాజిక కోణాన్ని ఎత్తి చూపుతోంది. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మానికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందుమాధవి, రాధ్య, అదితి భావరాజు వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. మార్క్ కె. రాబిన్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. తెలంగాణ మట్టి వాసనతో కూడిన కథలను ఇష్టపడే వారికి 'దండోరా' ఒక మంచి అనుభూతిని ఇస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.




-------------

# బిర్యానీ పాత్రలో సంపూర్ణేశ్ బాబు



నేచురల్ స్టార్ నాని, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'ది ప్యారడైజ్' నుంచి ఒక షాకింగ్ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో 'బర్నింగ్ స్టార్' సంపూర్ణేష్ బాబును ఒక సరికొత్త ఊర మాస్ అవతారంలో శ్రీకాంత్ ఓదెల చూపించబోతున్నాడు. ఎప్పుడూ తనదైన కామెడీతో నవ్వించే సంపూర్ణేష్ బాబును దర్శకుడు శ్రీకాంత్ ఓదెల పూర్తిగా మార్చేశాడు. 'ది ప్యారడైజ్' చిత్రంలో సంపూ 'బిర్యానీ' అనే మాస్ పాత్రను పోషిస్తున్నారు. శుక్రవారం విడుదలైన ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పోస్టర్‌లో సంపూర్ణేష్ బాబు ఒంటి నిండా రక్తపు మరకలతో, భుజాన గొడ్డలి వేసుకుని, బీడీ తాగుతూ చాలా సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఆయన కళ్లలో కనిపిస్తున్న క్రూరత్వం చూస్తుంటే, ఇందులో ఆయన కేవలం కామెడీకి పరిమితం కాకుండా ఒక పవర్‌ఫుల్ పాత్ర చేస్తున్నట్లు అర్థమవుతోంది. ఈ చిత్రంలో హీరో నాని (జడల్) కి అత్యంత సన్నిహితుడైన స్నేహితుడిగా, ప్రాణమిచ్చే నమ్మకస్థుడిగా 'బిర్యానీ' పాత్ర ఉండబోతోంది. ఈ పాత్ర కోసం సంపూర్ణేష్ బాబు చాలా బరువు తగ్గి, తన బాడీ లాంగ్వేజ్‌ను కూడా పూర్తిగా మార్చుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది.

ర్శకుడు శ్రీకాంత్ ఓదెల తన సినిమాల్లో పాత్రలను చాలా సహజంగా, గంభీరంగా చూపిస్తారు. 'దసరా'లో కమెడియన్లను కూడా సీరియస్ పాత్రల్లో చూపించినట్లుగానే, ఇప్పుడు సంపూ లోని యాక్షన్ యాంగిల్‌ను బయటకు తీయబోతున్నారు. 'హైదరాబాద్ నేపథ్యంలో సాగే కథలో 'బిర్యానీ' లేకుండా ఉండదు' అంటూ ఈ పాత్రను ఇంట్రడ్యూస్ చేసిన తీరు వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో నానితో పాటు, మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. ఈ సినిమా 2026 మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో (తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్) గ్రాండ్‌గా విడుదల కానుంది.

----------

# నెట్‌ఫ్లిక్స్‌లోకి వస్తోన్న ఆంధ్రా కింగ్ తాలూకా

రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా'.. తెలుగు సినీ అభిమాని కథగా నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమా విడుదలై నెల కూడా తిరక్కుండానే ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో డిసెంబర్ 25 నుంచి తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. విషయాన్ని తెలుపుతూ నెట్‌ఫ్లిక్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. మహేశ్‌బాబు.పి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కన్నడ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. సూర్య(ఉపేంద్ర) పేరుమోసిన సూపర్‌స్టార్. అశేషమైన అభిమానుల అతని సొంతం. అయితే.. తనకు బ్యాడ్ పిరియడ్ నడుస్తూ ఉంటుంది. విడుదలైన సినిమాలన్నీ ఎ÷-లాపులవుతుంటాయి. ఈ క్రమంలో సూర్య వందవ చిత్రం షూటింగ్ మధ్యలోనే ఆగిపోతుంది. చిత్రాన్ని నిర్మించలేనని నిర్మాత చేతులెత్తేస్తాడు. ఓ మూడు కోట్లు ఉంటే సినిమా పూర్తవుతుంది. ఆ మూడు కోట్ల కోసం సూర్య ప్రయత్నాలు మొదలుపెడతాడు. ఈ క్రమంలో ఓ నిర్మాతను డబ్బు అడుగుతాడు. అతను తన కొడుకు హీరోగా పరిచయం అవుతున్న సినిమాలో తండ్రి పాత్ర వేస్తే డబ్బు సర్దుతానంటాడు. ఎన్ని ప్రయత్నాలు చేసినా డబ్బు సమకూరకపోవడంతో చివరికి ఆ నిర్మాత పెట్టిన షరతుకి ఓకే చెప్పాలనుకుంటాడు. తన నిర్ణయాన్ని ఆ నిర్మాతకు చెప్పేలోపే సూర్య అకౌంట్‌లో మూడు కోట్లు పడతాయి. ఆ డబ్బు ఎవరు వేశారో సూర్యకు అర్థం కాదు. రాజమండ్రి దగ్గర్లోని ఓ పల్లెటూరి కుర్రాడు ఆ మూడు కోట్లు వేశాడని తెలిసి సూర్య షాక్ అవుతాడు. అతను తన అభిమాని తెలుసుకున్న సూర్య.. అతన్ని కలవాలని బయలు దేరతాడు? మరి సూర్య అభిమానిని కలిశాడా? ఓ పల్లెటూరి కుర్రాడికి ఈ మూడు కోట్లు ఎలా వచ్చాయి? అసలు ఆ కుర్రాడెవరు? అతని కథేంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే అసలు కథ.




# పవన్‌తో నటించడం ఒక గౌరవం: రాశీ ఖన్నా

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా, దర్శకుడు హరీశ్ శంకర్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్'. ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న నటి రాశీ ఖన్నా, తాజాగా షూటింగ్ సెట్స్ నుంచి కొన్ని ఆసక్తికరమైన బీటీఎస్ (బిహైండ్ ది సీన్స్) వీడియోలను అభిమానులతో పంచుకున్నారు.తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఈ వీడియోలను షేర్ చేసిన రాశీ ఖన్నా, "యాక్షన్ మరియు కట్ మధ్య నిశ్శబ్దం ఉంటుంది. కొన్నిసార్లు నవ్వులు కూడా ఉంటాయి" అంటూ దర్శకుడు హరీశ్ శంకర్‌ను ట్యాగ్ చేశారు. ఈ వీడియోలను చూస్తే, ఆమె షూటింగ్‌ను ఎంతో ఆస్వాదిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.గతంలో కూడా పవన్ కల్యాణ్‌తో కలిసి పనిచేయడం ఒక గౌరవంగా భావిస్తున్నానని రాశీ పేర్కొన్న విషయం తెలిసిందే. ఆయనతో దిగిన ఒక సెల్ఫీని పంచుకుంటూ, ఈ సినిమా తనకు ఎప్పటికీ గుర్తుండిపోయే మధుర జ్ఞాపకం అని ఆమె తెలిపారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంలో రాశీ 'శ్లోక' అనే ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం గతంలో ప్రకటించింది.మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల మరో కథానాయికగా నటిస్తోంది. వీరితో పాటు పార్తిబన్, కేఎస్ రవికుమార్, రాంకీ, నవాబ్ షా, గౌతమి వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గతంలో హరీశ్ శంకర్‌తో 'హైపర్', 'బెంగాల్ టైగర్' వంటి చిత్రాల్లో పనిచేసిన రాశీకి, పవన్ కల్యాణ్‌తో ఇది మొదటి సినిమా కావడంతో ప్రాజెక్ట్‌పై అంచనాలు నెలకొన్నాయి.

